జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
NIZAMABAD EDITION
నిజామాబాద్ | గురువారం 13 ఆగస్టు 2026 | సంపుటి : 16 | సంచిక : 192 | పేజీలు : 8 వెల : 1/- | RNI No. TELTEL/2010/35558
శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి
Published from A
http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

## కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో
# కలెక్టర్ తనిఖీ



**ఎడపల్లి, ఆగస్ట్ 12:(ప్రజాజ్యోతి)** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ మైనార్టీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్/జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి పాఠశాలల్లోని వసతులను పరిశీలించారు. కేజీబీవీ పరిసరాల్లో పిచ్చిమొక్కలు పెరిగి అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే శుభ్రం చేయించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అందుబాటులో ఉన్న విశాలమైన ఖాళీ స్థలాన్ని అన్ని వసతులతో కూడిన క్రీడా మైదానంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. కిచెన్, స్టోర్‌రూమ్, తరగతి గదులను పరిశీలించి మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, ప్రధాన ద్వారం వద్ద అందరికీ కనిపించేలా మెనూ బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. కేజీబీవీలో విద్యార్థినుల సంఖ్య తక్కువగా ఉండటంపై కలెక్టర్ స్పందిస్తూ, మరిన్ని ప్రవేశాలు కల్పించే అంశంపై - మిగతా2లో

## జూనియర్ కళాశాల
# ఆకస్మిక తనిఖీ

విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్
ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర,



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశం బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు, జూనియర్ కళాశాల (బాలికల)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకులంలో విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతులు, భోజనం, పరిశుభ్రత తదితర అంశాలను వారు పరిశీలించారు.

**విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్, ఎస్పీ..!**

గురుకుల తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థినులతో ఒకే చోట కూర్చొని భోజనం చేస్తూ, వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత, రుచి, మెనూ - మిగతా2లో




## ఆస్పైర్ సమ్మిట్ 3.0లో నారాయణ స్కూల్ కామారెడ్డి బ్రాంచ్‌కు ద్వంద్వ గుర్తింపు

రెండు ప్రతిష్టాత్మక విభాగాల్లో ఎంపిక..

విద్యార్థుల రిటెన్షన్ రేట్‌లో ఉత్తమ ప్రతిభ

## బోధన్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో
## ఉన్న కేసుల సమగ్ర సమీక్ష సమావేశం
# సిపి సాయి చైతన్య





**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 12..**

బోధన్ డివిజన్ పరిధిలోని పెండింగ్లో ఉన్న కేసుల సమగ్ర సమీక్ష సమావేశం సాయి చైతన్య కోటగిరి పోలీస్ స్టేషన్ యందు నిర్వహించగా బోధన్ డివిజన్ ఏ.సీ.పీ , సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు , ఎస్.హెచ్. ఓ లు , ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి సార్ ఆదేశాల మేరకు డ్రగ్స్ మరియు గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు , రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బోధన్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష - మిగతా2లో

## గురుకుల ఉపాధ్యాయులకు
# ఆర్టీసీ కష్టాలు..

చేయి చూపినా ఆగని బస్సులు.. ప్రైవేటు వాహనాలే దిక్కు!
ఎడపల్లి గురుకులాల వద్ద రిక్వెస్ట్ స్టాప్ ఎప్పుడూ?



**ఎడపల్లి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):**
ఎడపల్లి మండల కేంద్ర శివారులో ఉన్న గురుకుల పాఠశాలలు, కళాశాలలకు రాకపోకలు సాగించే ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల ప్రయాణం నిత్య కష్టంగా మారింది. గ్రామానికి చివరన విద్యాసంస్థలు ఉండటం వల్ల ఆర్టీసీ బస్సులు అక్కడ ఆపకపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు రోడ్డుపైనే నిలబడి బస్సుల కోసం నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొంది. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు బస్సు ఆపాలని చేయి చూపుతున్నా డ్రైవర్లు పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చేయి చూపినా.. ఆగని బస్సులు!**

ఆర్టీసీ బస్సుల్లో 'మహిళలను గౌరవించండి.. వారికి కేటాయించిన సీట్లలో - మిగతా3లో

# ముప్కాల్‌లో ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర.



**ముప్కాల్,( ప్రజాజోతి ) ఆగస్టు 12** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ముప్కాల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలల విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలు చేతబూని, భారత్ మాతా కీ జై అంటూ దేశభక్తి నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీగా తరలివచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు ఆగస్టు 10 నుండి 15 వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి, దేశభక్తిని మరియు జాతీయ ఐక్యతను చాటాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ర్యాలీ విజయవంతం కావడానికి సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, నాయకులు మరియు కార్యకర్తలకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కె.ఎం.రెడ్డి, సీనియర్ నాయకులు లిముస్కు భూమేశ్వర్, గోపీనాథ్, దినేష్ మరియు బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్లా దరఖాస్తుల స్వీకారణ.



**రెంజల్, ఆగష్టు 12(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని పేపర్ మిల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పెన్షన్ దరఖాస్తు ఫారాలను స్వీకరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా రకాల పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజలకు పంచాయతీ సిబ్బంది దరఖాస్తు ఫారాలను ఇచ్చి తమ పూర్తి వివరాలను దరఖాస్తు ఫారాలలో నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉప సర్పంచ్ అబ్జాల్ పరిశీలించి గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తు ప్రక్రియ సాఫీగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డి,జిల్లా సోషల్ మీడియా కోర్డినేటర్ అబ్బోళ్ల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయాలి. కందగట్ల రాంచందర్



**ఎడపల్లి, ఆగస్ట్ 12(ప్రజాజ్యోతి):** ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అర్హులైన వృద్ధులు, బీడీ కార్మికులకు పింఛన్లు మంజూరు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ విమర్శించారు. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి తక్షణమే పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎడపల్లి మండల అభివృద్ధి అధికారికి బీజేపీ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడు తూ.. పింఛన్లపై ఆధారపడి జీవిస్తున్న వృద్ధులు, బీడీ కార్మికులు కొత్త పింఛన్ల కోసం చాలాకాలంగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ పింఛన్లు అందక అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా ఆచరణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోలా ఇంద్రకరణ్, జిల్లా మీడియా ఇన్‌చార్జి కూరెళ్ల శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, ప్యాట గంగాధర్, కంజరి ప్రదీప్ కుమార్, ద్యాకం సాయిరెడ్డి, కంజరి అభినవ్, బర్దిపూర్ విట్టల్, కట్కం శంకర్, అనిరుద్ గౌడ్, రాఘవేందర్, మార సాయి పాల్గొన్నారు.

# వంద స్తంభాల ఆలయ పరిరక్షణకు చర్యలు

**ఫెన్సింగ్, వాచ్‌మెన్ ఏర్పాటు చేయాలి..**



**ప్రజా జ్యోతి బోధన్, ఆగస్టు 12:** బోధన్ పట్టణంలోని చారిత్రక వంద స్తంభాల ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ ప్రస్తుత పరిస్థితి, శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలు, పురాతన అవశేషాలను పరిశీలించడంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆలయానికి సంబంధించిన పురావస్తు అవశేషాలను కూడా పరిశీలించారు. రాష్ట్ర రక్షిత చారిత్రక కట్టడంగా ఉన్న వంద స్తంభాల ఆలయాన్ని, దానికి సంబంధించిన భూభాగాన్ని సమగ్రంగా సంరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ,ఆలయ ప్రాంగణానికి ప్రస్తుతం సరైన రక్షణ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పురావస్తు శాఖ అధికారులు ఆలయ ప్రాంగణం నాలుగు వైపులా రక్షణ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు నిరంతర పర్యవేక్షణ, భద్రత కోసం వాచ్‌మెన్‌ను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు స్థానికులు వెల్లడించారు . అయితే ఆలయ అసలు భూభాగంలో ఏవైనా ఆక్రమణలు జరిగి ఉంటే సంబంధిత శాఖల సమన్వయంతో సమగ్ర సర్వే నిర్వహించి, ఆలయానికి చెందిన పూర్తి భూభాగాన్ని గుర్తించి రక్షిత పరిధిలోకి తీసుకోవాలని స్థానికులు కోరారు. ఈ అంశంపై కూడా అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. చారిత్రక కట్టడాన్ని భవిష్యత్ తరాలకు అందించేలా పరిరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. వంద స్తంభాల ఆలయం, దాని పరిసరాల్లోని పురాతన అవశేషాలకు శాశ్వత రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలను వేగవంతం చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో యోగ్ ధారణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉదయ్ మహారాజ్, అడ్వకేట్ సాయి ప్రసాద్, మాజీ కౌన్సిలర్ ధర్మ, స్థానిక పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బోధన్ లోవంద స్తంభాల ఆలయ పరిరక్షణకు చర్యలు

## ఫెన్సింగ్, వాచ్‌మెన్ ఏర్పాటు..

**బోధన్ పట్టణంలో 100 స్తంభాలా ఆలయ పరిరక్షణ చర్యలు ఫేసింగ్ వాచ్మెన్ ఏర్పాటు చేస్తామని పురావస్తు శాఖ అధికారుల హామీ**





**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 12..** బోధన్ పట్టణంలోని చారిత్రక వంద స్తంభాల ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ ప్రస్తుత పరిస్థితి, శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలు, పురాతన అవశేషాలను పరిశీలించడంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆలయానికి సంబంధించిన పురావస్తు అవశేషాలను కూడా పరిశీలించారు. రాష్ట్ర రక్షిత చారిత్రక కట్టడంగా ఉన్న వంద స్తంభాల ఆలయాన్ని, దానికి సంబంధించిన భూభాగాన్ని సమగ్రంగా సంరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఆలయ ప్రాంగణానికి ప్రస్తుతం సరైన రక్షణ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పురావస్తు శాఖ అధికారులు ఆలయ ప్రాంగణం నాలుగు వైపులా రక్షణ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు నిరంతర పర్యవేక్షణ, భద్రత కోసం వాచ్‌మెన్‌ను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆలయానికి సంబంధించిన భూవిస్తీర్ణం సుమారు ఒక ఎకరం పది గుంటలు ఉన్నట్లు పురావస్తు శాఖ అధికారులు పేర్కొన్నారు. అయితే ఆలయ అసలు భూభాగంలో ఏవైనా ఆక్రమణలు జరిగి ఉంటే సంబంధిత శాఖల సమన్వయంతో సమగ్ర సర్వే నిర్వహించి, ఆలయానికి చెందిన పూర్తి భూభాగాన్ని గుర్తించి రక్షిత పరిధిలోకి తీసుకోవాలని స్థానికులు కోరారు. ఈ అంశంపై కూడా అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. చారిత్రక కట్టడాన్ని భవిష్యత్ తరాలకు అందించేలా పరిరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. వంద స్తంభాల ఆలయం, దాని పరిసరాల్లోని పురాతన అవశేషాలకు శాశ్వత రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలను వేగవంతం చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో యోగ్ ధారణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉదయ్ మహారాజ్, అడ్వకేట్ సాయి ప్రసాద్, మాజీ కౌన్సిలర్ ధర్మ, స్థానిక పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బోధన్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల సమగ్ర సమీక్ష సమావేశం సిపి సాయి చైతన్య.



-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ముఖ్యంగా హత్య , హత్యాయత్నం , చోరీలు , మహిళలపై నేరాలు , సైబర్ మోసాలు , డ్రగ్స్ మరియు గంజాయి అక్రమ రవాణా , పేకాట , గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని , రౌడీషీటర్లు , పాత నేరస్తులు , బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి , అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , షీ టీమ్స్ , ఈగల్ టీమ్స్ , చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు , బస్టాండ్లు , రైల్వే స్టేషన్లు మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు.

అలాగే పేకాట , గుట్కా , ఇసుక మరియు ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ , స్టేషన్ పరిశుభ్రత మరియు సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి , నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని , ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని , రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే మరియు స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని , ఓవర్ స్పీడ్ , త్రిబుల్ డ్రైవింగ్ , మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. డయల్ 112 గురించి ప్రజల వద్దకు చేరే విధంగా అనుక్షణం కృషి చేయాలి రాబోయే పండుగల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , వాహనాల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు సమయంలో సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు. ఈ కార్యక్రమం బోధన్ ఏ.సి.పి శ్రీ పి. శ్రీనివాస్ , బోధన్ టౌన్ ఎస్హెచ్ఓ వెంకట్ నారాయణ సి.సి.ఆర్.బి ఎ.సి.పి శ్రీ గురునాయుడు , సి.సి.ఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీ ఆర్. అంజయ్య , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీధర్ రెడ్డి , సీ.ఐ లు మరియు ఎస్హెచ్ఓలు మరియు ఎస్సై , ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సభ



**బాల్కొండ, (ప్రజా జ్యోతి) ఆగస్టు 12** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల ప్రజా పరిషత్ సాధారణ సభ నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి,మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాకేష్ సమావేశానికి హాజరయ్యారు. మండల పరిధిలోని గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ శాఖల పనితీరు తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. మండలంలోని తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, రహదారులు, విద్యుత్, వ్యవసాయం, ఉపాధి హామీ, మహిళా శిశు సంక్షేమం తదితర అంశాలపై సంబంధిత అధికారులు వివరాలు అందించారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను పర్యవేక్షించాలని, సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సమావేశంలో సూచించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని సమావేశంలో సూచించారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్కొండ మండలం ప్రింట్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక



**బాల్కొండ,( ప్రజా జ్యోతి) ఆగస్టు 12** ప్రింట్ మీడియా బాల్కొండ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా తొగటి మురళీ మోహన్, ప్రధాన కార్యదర్శిగా రాజుల రామనాథం,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నార్ల రాజు,ఉప అధ్యక్షులుగా కళ్లెం భోజన్న, కోశాధికారిగా షేక్ షాదుల్లా, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గం సంవత్సరం పాటు కొనసాగుతుందని కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు బ్రహ్మ రౌతు నర్సింగరావు,కటకము శంకర్,సిరిగిరి వెంకటేష్,షేక్ యూసుఫ్,భూమేశ్వర్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్ తనిఖీ.

-మొదటిపేజీ తరువాయి



రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడతానని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న ఆర్ఓ వాటర్ ప్లాంట్లు, సోలార్ హీటర్లను మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీల అధికారులను ఆదేశించారు. అనంతరం రెసిడెన్షియల్ కళాశాల ఆవరణలో సాగు చేస్తున్న వరి, కూరగాయల పంటలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. బాలికల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పదవ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థినులకు స్వయంగా ఆంగ్ల పాఠాలు బోధించారు. పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థినులకు బహుమతులు అందజేసి, కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ దత్తాత్రి, ఎంఈఓ శివలింగాలప్ప, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ దీపిక, రెసిడెన్షియల్ స్కూల్ సహాయ ప్రిన్సిపాల్ సురేఖ తదితరులు ఉన్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసిన ఎమ్మార్వో



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఆగస్టు. 12** ఇందల్వాయి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ బాలయ్య మాట్లాడుతూ. ఈనెల 15న తేదీన భూమి రెడ్డి ఫంక్షన్ హాల్ లో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆధ్వర్యంలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించుచున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి సంబంధిత రేషన్ డీలర్ ముగ్గురు లబ్ధిదారులను తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన ఆదేశించారు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రేషన్ డీలర్లు సమన్వయంతో పని చేయాలని తాసిల్దార్ సూచించారు.

# గురుకుల ఉపాధ్యాయులకు ఆర్టీసీ కష్టాలు.

-మొదటిపేజీ తరువాయి

వారినే కూర్చోనివ్వండి' అంటూ నినాదాలు దర్శనమిస్తున్నాయి. కానీ బస్సు ఎక్కేందుకు రోడ్డుపై నిలబడి చేయి చూపుతున్న మహిళా ఉపాధ్యాయులకు మాత్రం ఆ గౌరవం దక్కడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. బస్సులు ఆపకపోవడంతో సమయానికి పాఠశాలకు చేరుకోవడం, విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్లడం వారికి కష్టతరంగా మారింది. చివరకు అధిక చార్జీలు చెల్లించి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని వాపోతున్నారు.

**ఉపాధ్యాయులకే కాదు.. విద్యార్థుల తల్లిదండ్రులకూ ఇక్కట్లే**

ఈ సమస్య గురుకుల ఉపాధ్యాయులకే పరిమితం కాలేదు. ఎడపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు సైతం రాకపోకల విషయంలో ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులను చూసేందుకు వచ్చే తల్లిదండ్రులు బస్సులు అందుబాటులో లేక రోడ్డు పక్కన గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు.

**రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయరా?**

ఒకే ప్రాంతంలో పలు విద్యాసంస్థలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు ఇప్పటికైనా స్పందించాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. ఎడపల్లి గురుకుల పాఠశాల, కళాశాలల సమీపంలో రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేసి, ఉదయం--సాయంత్రం విద్యార్థులు, ఉపాధ్యాయుల రాకపోకల సమయంలో బస్సులను తప్పనిసరిగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయుల భద్రత, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ డిపో మేనేజర్ వెంటనే స్పందించాలని, కేవలం హామీలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సమస్యకు పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు. ఇకనైనా బస్సులు ఆపుతారా? లేక గురుకుల ఉపాధ్యాయులు, విద్యార్థుల అవస్థలు కొనసాగాల్సిందేనా? అని ప్రశ్నిస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందించాలి



**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 12 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండల పరిధిలోని గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ బీడీ పెన్షన్, వృద్ధాప్య పెన్షన్‌తో పాటు అన్ని రకాల సామాజిక భద్రతా పెన్షన్లు అందించాలని బీఆర్ఎస్ నాయకులు కొట్టూరి జగదీశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. పెన్షన్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొట్టూరి జగదీశ్వర్ మాట్లాడుతూ అర్హత ఉన్నప్పటికీ వివిధ కారణాలతో కొంతమంది లబ్ధిదారులకు పెన్షన్లు అందడం లేదని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, బీడీ కార్మికులు, ఇతర అర్హులైన లబ్ధిదారులు పెన్షన్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి వారికి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ పథకాలను వర్తింపజేయాలని కోరారు. పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి త్వరితగతిన పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు, ఇప్పటికే పెన్షన్లు పొందుతున్న వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రమం తప్పకుండా పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పెన్షన్ లబ్ధిదారుల సమస్యలను అధికారులు ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరించాలని జగదీశ్వర్ విజ్ఞప్తి చేశారు.

# జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ





-మొదటిపేజీ తరువాయి

అమలు, పరిశుభ్రతపై స్వయంగా తెలుసుకున్నారు. భోజనం ఎలా ఉందని విద్యార్థినులను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందేలా చూడాలని, భోజన తయారీ ప్రదేశం, వంట సామగ్రి, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.

**తరగతి గదులు, రికార్డుల పరిశీలన...!**

కళాశాలలోని తరగతి గదులను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి చదువులు, విద్యా ప్రగతి, కళాశాలలో అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లో బోధనా విధానం, బ్లాక్‌బోర్డుపై రాసిన పాఠాలు, విద్యార్థుల విద్యా ప్రగతి, కళాశాల రికార్డులు, నివేదికలు, విద్యార్థులు సాధించిన ట్రోఫీలను పరిశీలించారు. అధ్యాపకులతో విద్యార్థుల విద్యా ప్రగతి, బోధనా పద్ధతులు, పరీక్షల ఫలితాలపై చర్చించారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి, ఉన్నత విద్యకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.

**మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి...!**

కళాశాల ఆవరణ, విద్యార్థినుల వసతి సౌకర్యాలు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునేలా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్ర వాతావరణం, పోషకాహారం, మెరుగైన వసతులు అందించడం అధికారుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్డీఓ రవీందర్ రెడ్డి, డీసీఓ, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, గిర్దావర్, జీపీఓ, పంచాయతీ కార్యదర్శి తదితర అధికారులు పాల్గొన్నారు.

# నీట్, జేఈఈలకు లాంగ్‌టర్మ్ ఉచిత శిక్షణ

**-- ఈ నెల 16వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)** జంగంపల్లి, ఆగస్టు 12 ఇంటర్ పూర్తి చేసిన వెనుకబడిన తరగతుల (బీసీ) విద్యార్థులు జాతీయ స్థాయి వైద్య, ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ప్రముఖ వైద్య, ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో సీట్లు సాధించేలా మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఉచిత లాంగ్‌టర్మ్ శిక్షణ అందించనున్నట్లు బీసీ గురుకులాల ఉమ్మడి కామారెడ్డి జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త సి. రాధికా తెలిపారు. నీట్-యూజీ, జేఈఈ-2027 ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచిత లాంగ్‌టర్మ్ రెసిడెన్షియల్ శిక్షణ అందించనున్నారు. ఇంటర్‌లో ఉత్తీర్ణులైన, నీట్, జేఈఈ-2026లో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శిక్షణకు అర్హులు.

**ఎంపిక విధానం...!**

విద్యార్థులకు మెరిట్, సీట్ల లభ్యత ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు. దరఖాస్తుల సంఖ్యను బట్టి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 2 లక్షలకు మించకూడదు.

**రెండు కేంద్రాల్లో శిక్షణ...!**

ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ 16వ తేదీ వరకు కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా బాలికలకు నీట్‌లో 100, జేఈఈలో 40 సీట్లు, బాలురకు నీట్‌లో 50, జేఈఈలో 50 సీట్లు అందుబాటులో ఉన్నాయి. బాలికలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాల, నాగోల్‌లో, బాలురకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాల, అబ్దుల్లాపూర్‌మెట్‌లో లాంగ్‌టర్మ్ శిక్షణ అందించనున్నారు.

**ఉచిత వసతి, స్టడీ మెటీరియల్..!**

విద్యార్థులు ఆన్‌లైన్‌లో https://mjptbcadmissions.org వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. నిపుణులైన అధ్యాపకులతో బోధన, ఉచిత వసతి, స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు ప్రత్యేక ప్రణాళికతో తరగతులు నిర్వహిస్తారు. విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచేందుకు మాక్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నారు.

**సద్వినియోగం చేసుకోవాలి...!**

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బీసీ గురుకులాల సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ ఉచిత లాంగ్‌టర్మ్ శిక్షణను బీసీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సి రాధికా. సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని నీట్, జేఈఈలో ఉత్తమ ఫలితాలు సాధించి వైద్య, ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందాలని ఆకాంక్షించారు.

# నూతన ఫర్టిలైజర్ ఆప్‌పై ఆగవాగాన సదస్సు

**-- ఏవో భాను శ్రీ, ఏఈఓ మినుకుల రాకేష్**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలం ఇస్సన్నపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాప్ గురించి మండల వ్యవసాయ అధికారి భానుశ్రీ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ మినుకుల అవగాహన కల్పించడం జరిగింది. ?సదస్సులో చర్చించిన మరియు అవగాహన కల్పించిన

**ప్రధాన అంశాలు...!**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఎరువుల బుకింగ్ యాప్: రైతులు ఎరువులను ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులభంగా బుక్ చేసుకోవడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త మొబైల్ యాప్ పనితీరు మరియు వినియోగ విధానంపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడం జరిగింది.

**ఫాం పాండ్ నిర్మాణం...!**

వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంపొందించడంలో ఫాం పాండ్స్ పాత్ర మరియు ఏ విధంగా తవ్వుకోవాలి మరియు వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది.

**ఆయిల్ పామ్ సాగు...!**

రైతులు ఆర్థికంగా స్థిరపడేందుకు దోహదపడే ఆయిల్ పామ్ సాగు విధానాలు, ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహకాలు మరియు లాభాల గురించి వివరించడం జరిగింది. ఈ సమావేశంలో రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేస్తూ, ప్రభుత్వ పథకాలను మరియు ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో మెరుగైన లాభాలు సాధించాలని రైతులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ దోకి లచ్చయ్య , ఉపసర్పంచ్ రమేష్ , ఏఈఓ రాకేష్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డీఓ





**ఎల్లారెడ్డి, ఆగస్టు 12(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని బాలికల గురుకుల పాఠశాలను గురువారం ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని తరగతి గదులు, వసతి గృహం, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, తాగునీరు తదితర సౌకర్యాల గురించి ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం ఆర్డీవో ప్రభాకర్, తహసీల్దార్ ప్రేమ్ కుమార్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రేమ్ కుమార్,పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్వాయి లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**-- డా. ఎం. సురేష్, మెడికల్ ఆఫీసర్**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)** ఉప్పల్వాయి గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ శివరాణి రాజేందర్ మరియు పాలకవర్గ సభ్యులు ప్రారంభించారు.

ఈ శిబిరంలో వైద్య సిబ్బంది మొత్తం 76 మంది ఓపీ రోగులను పరీక్షించి, అవసరమైన మందులను ఉచితంగా అందించారు. వీరిలో ముగ్గురు జ్వరంతో బాధపడుతున్న రోగులను గుర్తించి పరీక్షించి చికిత్స అందించారు. 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ రక్తపోటు రక్తంలో చక్కెర పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో కొత్తగా 5 మంది హైపర్‌టెన్షన్ కేసులు, 3 మంది మధుమేహ కేసులు గుర్తించబడ్డాయి. వారికి అవసరమైన వైద్య సలహాలు అందించి, తదుపరి చికిత్స మరియు పర్యవేక్షణ కోసం సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇళ్ల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి, నిల్వ నీటిని తొలగించడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టాలని ప్రజలకు సూచించారు. గ్రామంలో జ్వర లక్షణాలు ఉన్న వ్యక్తులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు ప్రతిరోజూ జ్వర సర్వే నిర్వహించి, జ్వరంతో ఉన్న వ్యక్తులను గుర్తించి ఆరోగ్య కేంద్రానికి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పార్వారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, వార్డు సభ్యులు రాజలింగం, అప్మ బేగం, బాగవాన్, డా. చైతన్య (ఆయుష్ మెడికల్ ఆఫీసర్), డా. రమ్య (సీహెచ్ఓ), ఏఎన్ఎం చంద్రకళ, ఆయుష్ సిబ్బంది ఫార్మసిస్ట్ శ్రీహరి, శ్రీధర్ , ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించడంతో పాటు, వ్యాధుల నివారణ పై నిరంతరం అవగాహన కల్పించడం ఆరోగ్య శాఖ ప్రధాన లక్ష్యమని డా. ఎం. సురేష్ తెలిపారు.

# పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**ఎల్లారెడ్డి, ఆగస్టు 12( ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో చేపడుతున్న పారిశుధ్య పనులను బుధవారం మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, కౌన్సిలర్ సయ్యద్ గఫార్ పరిశీలించారు. 6వ వార్డులోని గర్ల్స్ హాస్టల్ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ప్రాంతంలో పిచ్చి మొక్కలు, పొదలను తొలగించే బుష్ కట్టింగ్ పనులను మున్సిపల్ సిబ్బంది చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, హాస్టల్ చుట్టుపక్కల చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. మురుగు కాలువల్లో పూడిక తొలగించి వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను వెంటనే గుర్తించి శుభ్రపరచాలని, దోమల వృద్ధికి అవకాశం ఇవ్వొద్దని తెలిపారు. ముఖ్యంగా గర్ల్స్ హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థినులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, దోమల నివారణ, ప్రజారోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కమిషనర్ జగ్జీవన్ పేర్కొన్నారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకొని మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆస్పైర్ సమ్మిట్ 3.0లో నారాయణ స్కూల్ కామారెడ్డి బ్రాంచ్‌కు ద్వంద్వ గుర్తింపు

రెండు ప్రతిష్టాత్మక విభాగాల్లో ఎంపిక..

విద్యార్థుల రిటెన్షన్ రేట్‌లో ఉత్తమ ప్రతిభ




**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 12 ప్రజా జ్యోతి** విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు వారితో విద్యాసంస్థకు ఉన్న నిరంతర అనుబంధాన్ని బలోపేతం చేయడంలో నారాయణ స్కూల్స్ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలో విద్యార్థుల ప్రతిభను, పాఠశాలల పనితీరును గుర్తిస్తూ నిర్వహించిన ఆస్పైర్ సమ్మిట్ 3.0 -- తెలంగాణ కార్యక్రమంలో నారాయణ నిజామాబాద్ జోన్‌లోని కామారెడ్డి బ్రాంచ్ విశిష్ట గుర్తింపును సాధించింది.

2025--26 విద్యా సంవత్సరంలో అత్యధిక విద్యార్థుల రిటెన్షన్ రేట్ సాధించినందుకు కామారెడ్డి నారాయణ స్కూల్ బ్రాంచ్ ఈ కిడ్జ్ ఈ ఛాంపియన్స్ విభాగాల్లో ఎంపిక కావడం విశేషం. ఒకేసారి రెండు ప్రతిష్టాత్మక విభాగాల్లో గుర్తింపు పొందడం నారాయణ నిజామాబాద్ జోన్‌కు గర్వకారణంగా నిలిచింది. విద్యార్థులను పాఠశాలలో కొనసాగిస్తూ వారి విద్యా ప్రగతికి నిరంతరం తోడ్పాటును అందించడంలో కామారెడ్డి బ్రాంచ్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది చేసిన కృషికి ఈ గుర్తింపు నిదర్శనంగా నిలిచింది.

ఈ సందర్భంగా నారాయణ నిజామాబాద్ జోన్ ఏ జి ఎం సూర్యవంశీ శివాజీ మాట్లాడుతూ, కామారెడ్డి బ్రాంచ్ సాధించిన ద్వంద్వ గుర్తింపు మొత్తం బ్రాంచ్ బృందం సమిష్టి కృషికి ప్రతిఫలమని తెలిపారు. విద్యార్థులపై ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్, సిబ్బంది చూపిన ప్రత్యేక శ్రద్ధతో పాటు తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల క్రమశిక్షణ, కృషి ఈ విజయానికి ప్రధాన కారణాలని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి నారాయణ స్కూల్స్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

అదేవిధంగా జి ఎం గోపాల్‌రెడ్డి, డి జి ఎం వెంకటరమణరెడ్డి కామారెడ్డి బ్రాంచ్ సాధించిన విజయాన్ని అభినందించారు. రెండు విభాగాల్లో గుర్తింపు సాధించడం ప్రశంసనీయమని పేర్కొంటూ, విద్యార్థుల విజయానికి నిరంతరం కృషి చేస్తున్న బ్రాంచ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బందిని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని ఉన్నత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

హైదరాబాద్ హైటెక్ సిటీ లోని శిల్పకళా వేదికలో ఆగస్టు 11న ఉదయం 9 గంటల నుంచి యాస్ పర్ సమ్మిట్ ాబఎఎత్ 3.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బ్రాంచ్‌లను గుర్తించి, నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రమా మామ్ విజేతలను అభినందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న కృషిని ప్రశంసించారు.

కామారెడ్డి నారాయణ స్కూల్ బ్రాంచ్ ఒకేసారి ఈ కిడ్జ్ ఈ ఛాంపియన్స్ విభాగాల్లో గుర్తింపు పొందడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ ద్వంద్వ గుర్తింపు నారాయణ నిజామాబాద్ జోన్‌తో పాటు కామారెడ్డి బ్రాంచ్‌కు ప్రత్యేక గౌరవాన్ని తీసుకువచ్చిందని వారు పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వారికి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పాఠశాలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు నారాయణ స్కూల్స్ చేస్తున్న కృషికి ఈ అవార్డు మరింత ప్రోత్సాహాన్ని అందించనుంది. విద్యార్థుల విజయమే తమ గర్వమని, భవిష్యత్తులోనూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని నారాయణ స్కూల్స్ ప్రతినిధులు తెలిపారు.

## నశాముక్త భారత్.. నశాముక్త తెలంగాణే లక్ష్యం

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి:**

**వసుధైక, మా కేథినేని ఫౌండేషన్లు**

**హైదరాబాద్:** నశాముక్త భారత్, నశాముక్త తెలంగాణ నినాదంతో వసుధైక ఫౌండేషన్, మా కేథినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సామాజిక సంస్థల సహకారంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈగిల్ ఫోర్స్, ఓం శాంతి, రెడ్‌క్రాస్, బ్రహ్మకుమారీస్, ఈగిల్ టాస్క్‌ఫోర్స్, మిలీనియం నవభారత్ నిర్మాణం, యూ ఫార్మర్స్, బ్రెయిన్ కోర్ట్, ది లా మిత్రా తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అమీర్ పేట్ మాజీ కార్పొరేటర్ కేతినేని సరళ, అతిథులు ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణులు, ఈగిల్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు లతో కలిసి మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు యోగా, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అవగాహన కల్పించాలి: యువతలో మానసిక ఒత్తిడి, ఆత్మవిశ్వాసం లోపించడం వంటి సమస్యలను గుర్తించి వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సామాజిక సంస్థలు కలిసి యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాలని పిలుపునిచ్చారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. "మనమందరం కలిసే భారతదేశం.. మనమందరం కలిసే తెలంగాణ. తెలంగాణ యువత మత్తుకు దూరంగా ఉండాలి" అని నిర్వాహకులు స్పష్టం చేశారు. నశాముక్త భారత్, నశాముక్త తెలంగాణ ఉద్యమాన్ని మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలు, యువత సహకరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. యువతను బలోపేతం చేసి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## బీర్కూర్‌లో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 12:** ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీర్కూర్ మండల కేంద్రంలో బీజేపీ శాఖ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నాగేళ్ల సాయికిరణ్ మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేశ్వర్, ఉపాధ్యక్షుడు హన్మాండ్లు , సీనియర్ నాయకులు బీరుగొండ, సాయిబాబా, ప్రవీణ్, నాగేష్, కార్యకర్తలు బసవరాజ్, శంకర్, శేఖర్, గంగు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యూబా విప్లవయోధుడు కాస్ట్రో

-- ఆగస్టు 13 ఫిడెల్ కాస్ట్రో శత జయంతి

-- జె.జె.సి.పి. బాబూరావు రీసెర్చ్ స్కాలర్





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)** అగ్రరాజ్యం అమెరికాకు అతి స్వల్ప మైళ్ళ దూరంలో ఉన్న ఒక చిన్న ద్వీప దేశం నుంచి సామ్రాజ్యవాదాన్ని సవాల్ చేసి గెలిచి నిలిచిన ధీశాలి ఫిడెల్ కాస్ట్రో. సి.ఐ.ఎ వంటి గూఢచారి సంస్థలు తనని హతమార్చడానికి ఏకంగా 634 సార్లు పన్నిన కుట్రలను ఆయన తిప్పికొట్టారు. దోపిడీ వ్యవస్థపై ఆయన ధిక్కార స్వరాన్ని రగిలించి తిరుగుబాటు జెండా ఎగురవేసి విజయం సాధించి ప్రపంచ పీడిత దేశాలకు ఆదర్శంగా నిలిచారు. ఫిడెల్ కాస్ట్రో 1959 లో ఫుల్జెన్సియో బాటిస్టా యొక్క సైనిక నియంతృత్వాన్ని కూలదోసి పశ్చిమార్ధగోళంలో మొట్టమొదటిసారిగా కమ్యూనిస్ట్ రాజ్యాన్ని స్థాపించారు. సోవియట్ యూనియన్ అందించిన సహాయంతో క్యూబా చెప్పుకోదగ్గ పురోగతిని సాధించింది. కాని ఆ సోవియట్ యూనియన్ పతనం కావడం, అరవై ఏళ్లకు పైగా అమెరికా ఆంక్షలు కొనసాగిస్తున్న మూలంగా నేడు క్యూబా ఆర్థికంగా దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతునే ఉంది. కాస్ట్రో నేతృత్వంలో విజయవంతమైన క్యూబా ఇటీవలి కాలంలో ఒకవైపుగా సంక్షోభాలను ఎదుర్కొంటూనే మరోవైపుగా ఇతర దేశాలకు వైద్య సహాయ సహకారాలను అందిస్తూ ప్రపంచ దేశాల ప్రశంసలు పొందుతున్న ఈ తరుణంలో కాస్ట్రో శత జయంతిని ఈ ఆగస్టు 13 నాడు జరుపుకుంటుంది. కాస్ట్రో 1926 ఆగస్టు 13 నాడు తూర్పు క్యూబాలోని బిరాన్ అనే ఒక చిన్న పట్టణంలో జన్మించారు. ఆయన తండ్రి ఒక సంపన్న స్పానిష్ చెరకు రైతు. ఆయన క్యూబా స్వాతంత్ర్య యుద్ధం సమయంలో మొదటిసారిగా ఆ ద్వీపానికి వచ్చారు. కాస్ట్రో జెస్యూట్ పాఠశాలలో చదువుకున్నారు. ఆయన విద్యార్థి దశ నుండి లాటిన్ అమెరికా అంతటా విప్లవ కార్యకలాపాలలో పాల్గొన్నారు. కాస్ట్రో 1950 లో హవానా విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రంలో పట్టా పొంది న్యాయవాద వృత్తిని చేపట్టారు. 'ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ స్టూడెంట్స్' (ఎఫ్.ఇ.యు)కు అధ్యక్షత వహించారు. అవినీతి వ్యతిరేక ఆర్థడాక్స్ పార్టీలో ఆయన చేరారు. విశ్వవిద్యాలయ విద్యను పూర్తి చేసిన తర్వాత కాస్ట్రో 'ప్రతినిధుల సభకు పోటీ చేయడం ద్వారా జాతీయ రాజకీయాల్లోకి రావాలి' అని నిర్ణయించుకున్నాడు. కాస్ట్రో 1952 లో క్యూబన్ పీపుల్స్ పార్టీ తరపున అభ్యర్థిగా బరిలో నిలబడినను ఫుల్జెన్సియో బాటిస్టా జరిపిన వినాశకరమైన సైనిక తిరుగుబాటు కార్లోస్ ప్రియో సోకారాస్ ప్రభుత్వాన్ని కూలదోసి భవిష్యత్ ఎన్నికలను నిషేధించింది. ఈ ప్రతికూలతను ఎదుర్కొన్న కాస్ట్రో ఆ సమయంలో క్యూబాలో రాజకీయ పోరాటంలో పాల్గొనడానికి 'ఎన్నికలు మరియు చట్టపరమైన ఫిర్యాదులు సరైన మార్గం కాదు' అని గ్రహించి 'ప్రజా తిరుగుబాటు'కు ప్రణాళిక రచించారు. కాస్ట్రో 1953 జూలైలో 120 మందితో కలిసి శాంటియాగో డి క్యూబాలోని మోంకాడా సైనిక శిబిరంపై దాడికి నాయకత్వం వహించారు. కాని ఆ దాడి విఫలం కావడమే కాకుండా కాస్ట్రో పట్టుబడి జైలు శిక్షకు గురయ్యాడు. అతని అనుచరులలో చాలామంది మరణించారు. తన నిరంకుశ ప్రతిష్టను మెరుగుపరుచుకోవాలని చూస్తున్న అమెరికా మద్దతు ఉన్న బాటిస్టా తదనంతరం 1955 లో సాధారణ క్షమాభిక్షలో భాగంగా కాస్ట్రోను విడుదల చేశారు. జైలు నుండి విడుదలైన కాస్ట్రో అమెరికా మరియు మెక్సికో దేశాలకు ప్రయాణించారు. మెక్సికోలో అతను స్పానిష్ అంతర్యుద్ధంలో పాల్గొన్న ఆల్బెర్టో బాయో అనే మాజీ యోధుడి వద్ద శిక్షణ పొందారు. ఎర్నెస్టో చే గెవారాతో సహా పలువురు యోధులతో కలిసి యుద్ధ ప్రణాళికలు రచించారు. యువ విప్లవకారులు సాయుధ పోరాట మార్గాన్ని అనుసరించాలని నిర్ణయించుకున్నారు. 1956 లో 82 మందితో 'గ్రాన్మా' పడవలో క్యూబా తీరానికి చేరిన కాస్ట్రో బృందంపై బాటిస్టా సైన్యం మెరుపుదాడి చేయగా కాస్ట్రో, రౌల్ కాస్ట్రో, చే గెవారా సహా 17 మంది గెరిల్లాలు మాత్రమే మిగిలారు. క్రమంగా స్థానిక ప్రజలను సమీకరించి 1958 చివరి నాటికి దేశంలోని తూర్పు మరియు మధ్య ప్రాంతాలలో అధిక భాగాన్ని కాస్ట్రో జయించగలిగారు. చే గెవారా మరియు అతని సైన్యాలు హవానా యొక్క చివరి వ్యూహాత్మక రక్షణ కేంద్రమైన శాంటా క్లారా నగరాన్ని స్వాధీనం చేసుకోగలిగారు. 1959 లో హవానా వీధుల్లోకి విప్లవ సైన్యం ప్రవేశించడంతో అమెరికా తొత్తు బాటిస్టా పలాయనం చిత్తగించారు. గెరిల్లాలు 1959 జనవరి 1 నాడు బాటిస్టా నుండి అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. కాస్ట్రో హవానాకు చేరుకుని ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అధికారం చేపట్టిన తర్వాత కాస్ట్రో చట్టపరమైన వివక్షను రద్దు చేయడమే కాకుండా విద్య, వైద్య తదితర రంగాలను అభివృద్ధి చేశారు. క్యూబన్ ప్రవాసులు 1961 లో కాస్ట్రోను కూలదోయాలనే ఉద్దేశ్యంతో 'బే ఆఫ్ పిగ్స్' సమీపంలో దిగగానే వారి ప్రణాళికలను కాస్ట్రో ప్రభుత్వం పటాపంచలు చేసింది. ఆ రకంగా అత్యాధునిక ఆయుధాలతో వచ్చిన అమెరికా మద్దతు దళాలను క్యూబా సైన్యం కేవలం 72 గంటల్లోనే తుత్తునియలు చేసింది. ఆ రకంగా క్యూబాను దెబ్బతీయాలని అమెరికా వేసిన 'బే ఆఫ్ పిగ్స్' ప్రణాళికా చరిత్రలోనే అతిపెద్ద పరాజయంగా మూటగట్టుకుంది. 1962 నాటి 'క్యూబన్ మిస్సైల్ క్రైసిస్' సమయంలోనూ ప్రపంచం అణుయుద్ధం అంచున నిలిచినా క్యాస్ట్రో ఏమాత్రం తలవంచకుండా ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఫిడెల్ కాస్ట్రో చాకచక్యమైన సైనిక వ్యూహకర్తగా పేరు గడించారు. క్లిష్ట సమయాల్లో తన సైన్యాన్ని వెనక్కి రప్పించడం, భూభాగాన్ని ఆక్రమించుకోవడానికి చిన్న అవకాశం దొరికినా నిర్భయంగా ఎదురుదాడి చేయడం వంటి వాటిల్లో ఆయన అందెవేసిన చేయిగా ఉండేవారు. 'ప్రపంచ కష్టాలకు పెట్టుబడిదారీ విధానమే కారణం' అని కాస్ట్రో అనేక సందర్భాలలో తీవ్రమైన విమర్శలు చేయడాన్ని ప్రత్యేకంగా గమనించాలి. కాస్ట్రో 90 ఏళ్ల వయసులో 2016 నవంబర్ 25 నాడు మరణించారు. నేడు కాస్ట్రో భౌతికంగా లేకపోయిననూ ఆయన రగిలించిన విప్లవ నిప్పురవ్వలు ప్రపంచమంతటా ప్రజ్వలిస్తూనే ఉన్నాయి. క్యూబన్ కమ్యూనిస్టుల ఆదర్శాలు చరిత్రలో సజీవంగా నిలిచి ఉంటాయి. అత్యంత ప్రభావవంతమైన కమ్యూనిస్ట్ విప్లవకారుడుగా ఫిడెల్ కాస్ట్రో ప్రజా హృదయాలలో కలకాలం వెలుగొందుతూనే ఉంటారు.

## మోడల్ స్కూల్ హెడ్ బాయ్‌గా సాయికుమార్ ఎన్నిక




**ఎల్లారెడ్డి, ఆగస్టు -12(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మోడల్ స్కూల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ పదవులకు నిర్వహించిన ఎన్నికల ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో పాఠశాల హెడ్ బాయ్‌గా సాయికుమార్ 358 ఓట్లతో విజయం సాధించారు. హెడ్ గర్ల్‌గా అంజున 276 ఓట్లతో ప్రథమ స్థానంలో నిలిచారు. డిప్యూటీ హెడ్ బాయ్ పదవిని రాహుల్ 409 ఓట్లతో కైవసం చేసుకోగా, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా ఇందు 257 ఓట్లతో ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం విద్యార్థుల ఉత్సాహంగా సాగింది. విజేతలను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గాంధీ, వైస్ ప్రిన్సిపల్ జహంగీర్ తో పాటు ఉపాధ్యాయులు రాజశేఖర్, ప్రియదర్శిని, లక్ష్మణ్ సింగ్, బల్ వంతరావు, విద్యారమణ తదితరులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి


-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపు





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)** బాన్స్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. బుధవారం బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమంతో పాటు విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక శిక్షణ బృందం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ అధ్యాపకులకు బోధనా నైపుణ్యాలు, ఆధునిక బోధనా పద్ధతులపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలను అధ్యాపకులు తరగతి గదుల్లో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గుర్తించి, వారి స్థాయికి అనుగుణంగా బోధనా విధానాలను అవలంబించాలని అధ్యాపకులకు సూచించారు. ఆధునిక బోధనా పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల్లో ఆసక్తి, సృజనాత్మకత పెంపొందేలా బోధన కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను అందిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని అన్నారు. ప్రతి విద్యార్థి తనకు ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచుకుని, దానిని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. ఉన్నత విద్య, పోటీ పరీక్షల్లో రాణించేలా అధ్యాపకులు విద్యార్థులకు నిరంతరం మార్గనిర్దేశం చేయాలని పేర్కొన్నారు. ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు అధ్యాపకులు అందిస్తున్న బోధన, మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణపై కూడా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సలామ్, హైదరాబాద్ నుంచి వచ్చిన శిక్షణ బృందం సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 1వ వార్డులో అమృత్ 2 పనుల పరిశీలన



**ఎల్లారెడ్డి,ఆగస్టు-12(ప్రజా జ్యోతి )** మున్సిపాలిటీలోని 1వ వార్డులో అమృత్ 2.0 పథకం కింద జరుగుతున్న సీసీ రోడ్డు మరమ్మతు పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మన్ భాగ్యవతి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతోనే పనులు చేపట్టాలని సూచించారు. రోడ్డు మరమ్మతు పనులు పూర్తయితే స్థానిక ప్రజల రాకపోకలకు సౌకర్యం ఏర్పడడంతో పాటు, ఆ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని చైర్మన్ పద్మ శ్రీకాంత్ తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగానే అభివృద్ధి పనులను కొనసాగిస్తామని వైస్ చైర్మన్ భాగ్యవతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, కౌన్సిలర్లు తిరుపతి, చంద్రయ్య, సయ్యద్ గఫర్, శ్యామ్ తో పాటు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## భూములు రీ సర్వే చేయించుకోవాలి

**-- జాయింట్ కలెక్టర్ విక్టర్**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామానికి జిల్లా జాయింట్ కలెక్టర్ బుధవారం గ్రామాన్ని సందర్శించడం జరిగింది. సందర్భంగా మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామంలోని భూముల సర్వే నంబర్లను రి సర్వే చేయించుకోవాలి ప్రజలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉమలత, ఎడి సర్వేయర్ మౌనిక, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరేష్, జిపిఓ శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ కిషన్ యాదవ్, ఉపసర్పంచ్ మధుసూదన్, పాలకవర్గ సభ్యులు మర్రి ప్రభాకర్, రెడ్డి మల్లేష్ ,గ్రామ కమిటి అధ్యక్షుడు పెద్ద మల్లేష్, అలాగే గ్రామ ప్రజలు నరేష్, లింగం, ధర్మపురీ, రాజయ్య, బాలరాజు, భూమయ్య, రాజనర్సు, శంకరయ్య, సాయిలు, మల్లేష్, పాల్గొనడం జరిగింది.

## ముందస్తు చర్యలతో.. విద్యుత్ అంతరాయాలకు చెక్



**గాంధారి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి )** వర్షాకాలంలో విద్యుత్ అంతరాయాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా నేరల్ తండాలో ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ బస్సి రవీందర్, ఉపసర్పంచ్ రాథోడ్ నెహ్రూ ప్రత్యేక చొరవతో విద్యుత్ శాఖ సిబ్బంది సహకారంతో తండా పరిధిలోని విద్యుత్ లైన్లు, స్తంభాల వద్ద మరమ్మతులు నిర్వహించారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల సమయంలో విద్యుత్ స్తంభాలు ఒరిగిపోవడం, ఎర్తింగ్ సమస్యలు తలెత్తే అవకాశాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన చోట్ల పనులు చేపట్టారు. విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి ప్రమాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు. తండావాసులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతో పాటు వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్, ఉపసర్పంచ్ తెలిపారు.

## సాంకేతిక శాస్త్రీయ ఆధారాలతో నిందితుడు అరెస్ట్

**--బంగారు ఆభరణాలు, నగదు, ద్విచక్ర వాహనం స్వాధీనం**




**సదాశివనగర్, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం వజపల్లి తండాలో శ్రీ జగదంబ ఆలయంలో జరిగిన చోరీ కేసును పోలీసులు చేదించారు. సూర్య నాయక్ తండాకు చెందిన మాలోత్ నవీన్ ను పోలీసులు అరెస్టు చేసి దొంగిలించిన బంగారు ఆభరణాలు, నగదు చూర్ కి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్టు సీఐ సంతోష్ కుమార్. తెలిపారు. సిఐ సంతోష్ కుమార్. తెలిపిన వివరాల ప్రకారం ఆలయనిర్వకుల ఫిర్యాదు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాస్ రావు. పర్యవేక్షణలో సీఐ సంతోష్ కుమార్. ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి సీసీ కెమెరా దృశ్యాలు సాంకేతిక బయోమెట్రిక్ శాస్త్రీ ఆధారాలను విశ్లేషించి నిందితుడిని గుర్తించారు. నవీన్ ను అదుపులోకి తీసుకొని విచారించగా రాణి ఒప్పుకున్నాడు నిర్ధారించిన అనంతరం గోడదంతి లోపలికి ప్రవేశించి షట్టర్ పగలగొట్టి అమ్మవారి ఉంగరాలను చోరీ చేసినా రెండు బంగారు ఉంగరాలను గాంధారి మండల కేంద్రంలో రాజు గోల్డ్ షాప్ లో 40,600 రూపాయలకు మీనట్లు దర్యాప్తులో వెల్లడైంది మిగిలిన ఆభరణాలను ఇంట్లో దాచిపెట్టినట్లుంది వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత చోరుల పైన పోలీసులు విచారించగా గతంలో కూడా పలుచోరీలకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. గత చోరీల పైన విచారణ కొనసాగుతుండగా అతని మామ గత చోరీలకు సహకరించినట్లు వెల్లడైనా అంగోత్ శివలాల్ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి కేసును సాంకేతిక శాస్త్రీయ ఆధారాలతో చేదించి నిందితుడిని అరెస్టు చేయడంలో కృషిచేసిన సదాశివనగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అజార్. ప్రభు. నరేష్ నన్ను ఉన్నత అధికారులు అభినందించారు. ఆలయాలు ఇండ్లు ఇతర ఆస్తుల భద్రత విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు కార్యకలాపాలు చేసినట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై పుష్ప రాజ్. సూచించారు.

## బిజెపి పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఖమ్మం వెంకటేశం కు ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం

**కోహెడ** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామ వాసి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఖమ్మం వెంకటేశం ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ మొదటిసారిగా కోహెడ మండలానికి వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం వెంకటేశం తో పాటు జిల్లాలో కొత్తగా అధికారాలు చేపట్టిన హుస్నాబాద్ నియోజకవర్గంలోని, భీమదేవరపల్లి సర్పంచ్ మరియు జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల కుమార్ ని, బిజెపి జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృథ్వీరాజ్ ని, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మోహన్ నాయక్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.

## పోచారం వ్యాఖ్యలపై బీర్కూర్ సర్పంచ్ ధర్మతేజ ఘాటు కౌంటర్





**అభివృద్ధి భ్రష్టు పట్టిందంటే ఏ విషయంలోనో స్పష్టం చేయాలి..**

**గృహలక్ష్మి నిధులు విడుదల చేయాలి.. ఇసుక సమస్యను పరిష్కరించాలి**

**ప్రోటోకాల్ ఉల్లంఘన, ఉపాధి హామీ నిధుల కేటాయింపులో పక్షపాతంపై నిలదీత**

**బీర్కూర్,ప్రజాజ్యోతి ఆగస్టు 12:** బీర్కూర్ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీర్కూర్ గ్రామ సర్పంచ్ ఆరిగే ధర్మతేజ మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, అనంతరం అధికారం కోసం మరో పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి పార్టీ మార్పులు, కండువాల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని ధర్మతేజ విమర్శించారు. బీర్కూర్ పరిధిలో అభివృద్ధి భ్రష్టు పట్టిందంటూ పోచారం చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. గ్రామంలో ఏ విషయంలో అభివృద్ధి భ్రష్టు పట్టిందో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. 'మంచోడు ఓడిపోయాడు.. చెడ్డోడు గెలిచాడు' అంటూ వ్యాఖ్యలు చేయడం సరికాదని, ప్రజలే మంచిచెడులను తమ ఓటు ద్వారా నిర్ణయిస్తారని, ప్రజల తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిందేనని అన్నారు.

**ఇసుక ధరలు పెరిగాయి**

బీర్కూర్ గ్రామంలో సెంట్రల్ లైటింగ్‌తో పాటు ఇతర కాంట్రాక్టు పనులకు తాము ఎప్పుడూ అడ్డుపడలేదని సర్పంచ్ ధర్మతేజ స్పష్టం చేశారు. అయితే గ్రామ పరిధిలో లభించే ఇసుకను స్థానిక ప్రజలకు అందుబాటులో లేకుండా చేసి, పక్క గ్రామాల నుంచి ఇసుక తెచ్చుకునే పరిస్థితి కల్పించారని ఆరోపించారు. గతంలో ట్రాక్టర్ ఇసుక రూ.1,400 వరకు ఉండగా ప్రస్తుతం రూ.3 వేల నుంచి రూ.3,500 వరకు పెరిగిందని, దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోందని అన్నారు. ఇసుక సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**గృహలక్ష్మి నిధులు విడుదల చేయాలి**

బీర్కూర్ గ్రామంలోని మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన సుమారు 82 నుంచి 85 పేద కుటుంబాలకు గత ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద అనుమతి పత్రాలు మంజూరు చేసిందని ధర్మతేజ తెలిపారు. ఇళ్ల నిర్మాణం కోసం పలువురు అప్పులు చేయడంతో పాటు బంగారం తాకట్టు పెట్టి నిర్మాణాలు పూర్తి చేసుకున్నారని చెప్పారు. వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.3 లక్షలకు పైగా గృహలక్ష్మి సహాయక నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**పార్టీ కండువాపై వ్యాఖ్యలు సరికాదు**

పార్టీ కండువా, ఆత్మగౌరవం గురించి పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ధర్మతేజ ఎద్దేవా చేశారు. టీడీపీలో పదేళ్లు, టీఆర్ఎస్‌లో పదేళ్లు కొనసాగి ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్న రాజకీయ చరిత్ర పోచారం శ్రీనివాస్ రెడ్డిదేనని విమర్శించారు. తాను మాత్రం ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ గుర్తింపు, ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ ప్రజల కోసం పనిచేస్తున్నానని తెలిపారు.

ప్రోటోకాల్ ఉల్లంఘించారని ఆరోపణ

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలతో పాటు ప్రకాష్‌రావు క్యాంప్ రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధిగా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ ఉల్లంఘించారని సర్పంచ్ ఆరోపించారు. ప్రజాప్రతినిధులను గౌరవిస్తూ అధికారిక కార్యక్రమాల సమాచారాన్ని ముందుగానే అందించాలని కోరారు.

**ఎన్ఆర్ఈజీఎస్ నిధులపై పక్షపాతం వద్దు**

బీర్కూర్ మండలంలోని 13 గ్రామాలకు ఉపాధి హామీ పథకం ( ఎన్ఆర్ఈజీఎస్ ) నిధుల కేటాయింపులో పక్షపాతం చూపుతున్నారని ధర్మతేజ ఆరోపించారు. పోచారం వర్గానికి చెందిన వారు గెలిచిన ఆరు గ్రామాలకు మాత్రమే నిధులు కేటాయించి, మిగిలిన ఏడు గ్రామాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. గ్రామాల మధ్య రాజకీయ విభేదాలు చూపకుండా అన్ని గ్రామాలకు సమానంగా అభివృద్ధి, ఉపాధి హామీ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

పోచారం శ్రీనివాస్ రెడ్డి తనపై చేసిన అసత్య, అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ధర్మతేజ డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలను పరిష్కరించి, గ్రామాల మధ్య ఎలాంటి వివక్ష లేకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియపై అఖిలపక్ష నాయకులతో సమావేశం

**-- వంద శాతం డిజిటలైజేషన్ పూర్తి, 9 కొత్త పోలింగ్ కేంద్రాలకు ఆమోదం**

**-- ఆర్డీఓ ప్రభాకర్**



**ఎల్లారెడ్డి,ఆగస్టు12 (ప్రజా జ్యోతి )** స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ – సర్ ప్రక్రియలో భాగంగా ఎల్లారెడ్డి ఆర్డీఓ రోడ్డ ప్రభాకర్ బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా సవరణ, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎస్ఐఆర్ పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ఆర్డీఓ తెలిపిన వివరాల ప్రకారం నియోజకవర్గంలో మొత్తం 2,28,503 ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయగా, వాటిని బీఎల్ఓ యాప్ ద్వారా 100 శాతం డిజిటలైజ్ చేశారు. పరిశీలనలో 22,469 ఫారాలు మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, డబుల్ ఓటర్లుగా గుర్తించారు.

**కొత్త పోలింగ్ కేంద్రాలు..!**

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను విభజించనున్నారు. ఇందులో భాగంగా కొత్తగా 9 పోలింగ్ కేంద్రాలకు ఆమోదం లభించింది. గాంధారి – 3, లింగంపేట్ – 3, నాగిరెడ్డిపేట్ – 1, సదాశివనగర్ – 1, ఎల్లారెడ్డి – 1 మండలాల వారీగా...! గుర్తించిన వివరాలు..!

ఆన్ మ్యాప్ ఫారలు..!

గాంధారి 792, లింగంపేట్ 291, నాగిరెడ్డిపేట్ 303, రాజంపేట 57, రామారెడ్డి 641, సదాశివనగర్ 912, తాడ్వాయి 185, ఎల్లారెడ్డి 569

మరణించిన ఓటర్లు..!

గాంధారి 1203, లింగంపేట్ 1255, నాగిరెడ్డిపేట్ 903, రాజంపేట 342, రామారెడ్డి 656, సదాశివనగర్ 1186, తాడ్వాయి 978, ఎల్లారెడ్డి 1120

శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు...!

గాంధారి 1894, లింగంపేట్ 1409, నాగిరెడ్డిపేట్ 944, రాజంపేట 480, రామారెడ్డి 1112, సదాశివనగర్ 1492, తాడ్వాయి 1202, ఎల్లారెడ్డి 1508

డబుల్ ఓటర్లు...!

గాంధారి 799, లింగంపేట్ 1201, నాగిరెడ్డిపేట్ 150, రాజంపేట 410, రామారెడ్డి 274, సదాశివనగర్ 972, తాడ్వాయి 560, ఎల్లారెడ్డి 363

తదుపరి షెడ్యూల్...!

డ్రాఫ్ట్ ఓటరు జాబితాను ఈ నెల 17న విడుదల చేయనున్నట్లు ఆర్డీఓ తెలిపారు. డ్రాఫ్ట్‌లో పేరు లేకపోయినా కంగారు పడాల్సిన అవసరం లేదని, సరైన పత్రాలతో ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు ఆర్డీఓ కార్యాలయంలో క్లెయిమ్ లేదా అభ్యంతరం దాఖలు చేసుకోవచ్చని సూచించారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 10న విడుదల చేస్తారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ప్రేమ్ కుమార్, గిర్దావర్ భరత్, ఎన్నికల సిబ్బందితో పాటు వివిధ పార్టీల ప్రతినిధులు ఎంఐఎం మండల అధ్యక్షులు అబ్దుల్ రజాక్, బీజేపీ నాయకులు మర్రి బాల్ కిషన్ , నర్సింలు, మాజీ సర్పంచ్ దేవేందర్, సతీష్, బీఆర్ఎస్ నుంచి అట్కారి బబ్లు, కాంగ్రెస్, మొహమ్మద్ అజ్వర్ తదితరులు హాజరయ్యారు.

## గ్రేటర్ పరిధిలోనే 30 నుంచి 40 లక్షల ఓట్లు గల్లంతు



**హైదరాబాద్ :** తెలంగాణ ఓటర్ల జాబితాలో కోటి ఓట్లు గల్లంతయ్యే అవకాశం కనిపిస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన ముగియడంతో, లక్షలాది మంది ఓటర్ల వివరాలు లభ్యం కాకపోవడం లేదా అన్‌కలెక్టబుల్ , నో మ్యాపింగ్ కేటగిరీల్లోకి చేరడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా డబుల్ ఓట్లు, నివాసాలు మారిన వారు, మరణించిన వారితో పాటు సమాచారం అందించని వారి పేర్లను ఏరివేసే క్రమంలో ఏకంగా కోటి వరకు ఓట్లకు ముప్పు వాటిల్లే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధితో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి వంటి పట్టణ జిల్లాల్లో ఈ ప్రభావం అత్యధికంగా కనిపిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే దాదాపు 30 నుంచి 40 లక్షల ఓట్లు గల్లంతయ్యే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తుండగా, మిగిలిన గ్రామీణ, పట్టణ జిల్లాల్లో సైతం లక్షలాది మంది ఓటర్ల ఆచూకీ లభించలేదని అధికారులు నమోదు చేశారు. ఉద్యోగ, వ్యాపార రీత్యా ఇళ్లు మారడం, ఒకే కుటుంబ సభ్యులకు వేర్వేరు నియోజకవర్గాల్లో ఓట్లు ఉండటం, సరైన డోర్ నంబర్లు లేకపోవడం మరియు బీఎల్ఓ ల సర్వే సమయంలో అందుబాటులో లేకపోవడమే ఈ భారీ వ్యత్యాసానికి ప్రధాన కారణాలుగా తేలుతున్నాయి. మొత్తంగా 75 లక్షల ఎన్యూమరేషన్ ఫారాలు వెనక్కి రాలేదు. మరో 60 లక్షలకుపైగా ఓటర్ల వివరాల్లో తేడాలున్నాయి. వీరిలో ఇరవై లక్షల వరకూ తేలిపోయే ప్రమాదం ఉంది. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సేకరించిన సమాచారంలో లోపాలు ఉన్న వారిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తాత్కాలికంగా మినహాయించే దిశగా చర్యలు సాగుతున్నాయి. అయితే, నిజమైన ఓటర్లు కూడా ఈ రీ–వెరిఫికేషన్ ప్రక్రియలో భాగం కాకపోవడం వల్ల తమ ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. పోలింగ్ కేంద్రాల మార్పు, చిరునామా సరిగ్గా మ్యాచ్ కాకపోవడంతో శాశ్వతంగా నివాసం ఉంటున్న సామాన్యుల ఓట్లు కూడా అనర్హుల జాబితాలోకి చేరడం పట్ల యంత్రాంగంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ప్రచురిస్తున్న ముసాయిదా జాబితాల ఆధారంగా ఓటర్లు తమ పేర్లు ఉన్నాయో లేదో తక్షణమే తనిఖీ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఓటు గల్లంతైనట్లయితే ఎన్నికల సంఘం కేటాయించిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల వ్యవధిలో ఆన్‌లైన్ పోర్టల్, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ లేదా నేరుగా బీఎల్ఓల ద్వారా ఫారమ్–6, ఫారమ్–8 దాఖలు చేసి రీ–ఇన్‌స్టేట్ చేసుకోవచ్చని వెల్లడించారు. రాజకీయ పార్టీలు కూడా క్షేత్రస్థాయిలో ఏజెంట్లను రంగంలోకి దింపి అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడేలా చర్యలు వేగవంతం చేయాల్సిన అవసరం కనిపిస్తోంది.

## ఎరువుల యాప్ పై -- ఆయిల్ ఫామ్ సాగుపై సదస్సు నిర్వహణ



**సదాశివనగర్, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం తిమ్మాజీవాడి గ్రామంలో ఎరువుల యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు ఎరువుల బుకింగ్ విధానం, యాప్ ద్వారా ఎరువులను సులభంగా బుక్ చేసుకునే విధానం గురించి వివరంగా అవగాహన కల్పించడం జరిగింది. అని మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రజాపతి తెలిపారు. ప్రజాపతి మాట్లాడుతూ అలాగే ఆయిల్‌పామ్ సాగు ప్రాధాన్యత, ప్రయోజనాలు, సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు (సబ్సిడీలు) మరియు ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించామన్నారు. జలసిరి కార్యక్రమం కింద చేపట్టే ఫార్మ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు), వాటి నిర్మాణం, ఉపయోగాలు మరియు రైతులకు కలిగే ప్రయోజనాల ఎంతో మేలు అన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాజీ వాడి గ్రామ సర్పంచ్ నందిపేట్ భవాని-సాయిలు. ఉప సర్పంచ్ రవీందర్ రావు. రైతులు మరియు గ్రామస్తులు వ్యవసాయ విస్తరణ అధికారి సురేందర్. తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరనున్న ప్రకాశం వాసుల కల

**ఒంగోలు :** కరువు కోరల్లో చిక్కుకుని, తాగడానికి చుక్క నీరు లేక, ఫ్లోరైడ్ రక్కసితో అల్లాడిపోతున్న పశ్చిమ ప్రకాశం (కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా) ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోంది. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఉద్దేశించిన ప్రతిష్టాత్మక వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఈ నెలాఖరులోనే కృష్ణా జలాలను విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. వర్షాధారం మినహా మరే ఇతర నీటి సౌకర్యం లేని మెట్ట భూముల్లో త్వరలోనే కృష్ణమ్మ పరవళ్లు తొక్కనుండటంతో స్థానిక రైతాంగంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీశైలం సమీపంలోని కృష్ణానది కొల్లంవాగు నుంచి నీటిని తరలించేందుకు నల్లమల కొండల్లో నిర్మించిన 18.8 కిలోమీటర్ల పొడవైన రెండు సమాంతర సొరంగాల్లో.. రెండో సొరంగానికి సంబంధించిన చివరి విడత లైనింగ్ పనులు ప్రస్తుతం ముగింపు దశకు వచ్చాయి. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 17వ తేదీలోగా ఈ మిగిలిన పనులన్నింటినీ పూర్తి చేసేలా అధికారులు డే అండ్ నైట్ కష్టపడుతున్నారు. ఈ పనులు అనుకున్న సమయానికి పూర్తి కావడంపైనే నీటి విడుదల ఆధారపడి ఉంది. ఎగువ నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహంతో ప్రస్తుతం శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టంతో నిండుకుండలా మారింది. జూరాల నుండి వస్తున్న ఈ వరద నీటిని పక్కాగా వాడుకుని, నల్లమల సాగర్ కాలువ ద్వారా నీటిని వదిలేందుకు లీన్ పీరియడ్ ప్లాన్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది. పెద్దారవీడు, మార్కాపురం, అర్ధవీడు మండలాల సరిహద్దుల్లోని కొండల మధ్య సుంకేసుల, గొట్టిపడియ, కాకర్ల ఆనకట్టల ఆధారంగా నిర్మించిన నల్లమల సాగర్ రిజర్వాయర్‌కు ఈ 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాల్వ ద్వారా నీరు చేరనుంది. ఆగస్టు 17న పనులు పూర్తయిన వెంటనే, ఈ నెలాఖరుకల్లా మార్కాపురం, కనిగిరి ప్రాంతాల దాహార్తిని తీరుస్తూ వెలిగొండ జలాలు విడుదల కానున్నాయి.

## జనసేనకు మరో మంత్రి పదవి..?

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ రాజ కీయాల్లో త్వరలోనే ఒకేసారి కీలక పరిణామాలు చోటుచేసుకో బోతున్నా యి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం త్వరలోనే ఏపీ క్యాబినెట్ ప్రక్షాళనకు సిద్ధమవుతున్నట్లు అమరావతి వర్గాల్లో గట్టి ప్రచారం సాగుతోంది. ఈ ప్రక్షాళనలో భాగంగా భాగస్వామ్య పక్షమైన జనసేన పార్టీకి మరో అదనపు మంత్రి పదవి దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం జనసేన నుంచి క్యాబినెట్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తోపాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ మంత్రులుగా కొనసాగుతుండగా.. ఇప్పుడు నాలుగో బెర్త్ ఎవరికి దక్కుతుందనే అంశంపై కూటమి రాజకీయాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఈసారి దక్కబోయే అదనపు మంత్రి పదవిని ఉత్తరాంధ్ర రీజియన్‌కు కేటాయించాలని కూటమి పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. ఉత్తరాంధ్ర ప్రాంతంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ వ్యూహాన్ని రచిస్తున్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర నుంచి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తుండగా.. జనసేన కోటాలో రాబోయే ఈ కొత్త పదవితో ఉత్తరాంధ్రకు లభించనున్న నాలుగో మంత్రి పదవిగా ఇది నిలవనుంది. ముఖ్యంగా ఈ మంత్రి పదవి రేసులో బీసీ వర్గాలకు పెద్దపీట వేయాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మంత్రి పదవి రేసులో ఇద్దరు కీలక నేతల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అందులో ఒకరు అనకాపల్లి నుంచి గెలిచిన సీనియర్ నేత కొణతాల రామకృష్ణ కాగా.. మరొకరు విశాఖపట్నం సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్. అయితే, ఉత్తరాంధ్రలో అత్యంత బలమైన సామాజికవర్గంగా ఉన్న గవర వర్గాన్ని ప్రసన్నం చేసుకునేందుకు ఆ వర్గానికి చెందిన సీనియర్ లీడర్ కొణతాల రామకృష్ణకే మంత్రి పదవి దక్కే అవకాశాలు అత్యధికంగా ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఆయనకున్న రాజకీయ అనుభవం, సీనియారిటీ కూడా దీనికి ప్లస్ పాయింట్‌గా మారే అవకాశం ఉంది. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పేరు కూడా గట్టిగా పరిశీలనలో ఉన్నప్పటికీ, సామాజిక సమీకరణాలు మరియు ప్రాంతీయ బలోపేత వ్యూహాల ప్రకారం కొణతాల రామకృష్ణ వైపే అధిష్టానం మొగ్గు చూపవచ్చని అంటున్నారు. ఈ నెలాఖరు లేదా వచ్చే నెల ప్రారంభంలో జరగబోయే క్యాబినెట్ విస్తరణపై త్వరలోనే అధికారికంగా పూర్తి స్పష్టత రానుంది.

## నియోపోలీస్ లో ఎకరా 120 కోట్లు...

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధుల సమీకరణే లక్ష్యంగా కోకాపేట్‌లోని నియోపోలిస్, గోల్డెన్ మైల్ లేఅవుట్లతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న విలువైన భూములను వేలం వేయడానికి సిద్ధమైంది. నియోపోలిస్‌లో ఎకరానికి కనీస ధర రూ. 120 కోట్లుగా, గోల్డెన్ మైల్‌లో రూ. 70 కోట్లుగా ఖరారు చేశారు. ఈ వేలం ప్రక్రియ ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 9 వరకు సాగనుంది. మోకిలా, బాచుపల్లి, సూరారం వంటి నివాస ప్రాంతాల్లోని ఖాళీ ప్లాట్లను కూడా ఈ-వేలంలో ఉంచారు. హైదరాబాద్ నగర పరిధిలో భూముల విక్రయాల ద్వారా భారీగా ఆదాయం సమీకరించడమే ధ్యేయంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ మరొక భారీ ఈ-వేలానికి శ్రీకారం చుట్టింది. అత్యంత ఖరీదైన కోకాపేట్‌లోని నియోపోలిస్, గోల్డెన్ మైల్ లేఅవుట్లలో ఉన్న విలువైన భూములతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ ప్లాట్లను విక్రయించడానికి అధికారులు నోటిఫికేషన్ సిద్ధం చేశారు. గతంలో డిసెంబర్ 2025లో నిర్వహించిన నియోపోలిస్ భూముల వేలంలో ఎకరానికి అత్యధికంగా రూ. 131 కోట్లు, రూ. 118 కోట్ల వరకు ధర పలికి హెచ్ఎండీఏకి సుమారు రూ. 1000 కోట్ల ఆదాయం సమకూరింది. అంతకుముందు వివిధ దశల్లో చేపట్టిన వేలం పాటల ద్వారా సుమారు రూ. 3,708 కోట్లు వచ్చాయి. గతంలో నమోదైన రికార్డు ధరలను ప్రాతిపదికగా తీసుకుంటూ.. ప్రస్తుతం నియోపోలిస్ లేఅవుట్‌లోని 4.59 ఎకరాల భూభాగానికి కనీస

# క్యాసంపల్లిలో అంగన్వాడీ కేంద్రాలు, పల్లె దవాఖానలో సర్పంచ్ ఆకస్మిక తనిఖీలు

చిన్నారుల సంరక్షణలో నిర్లక్ష్యం వద్దు
ఉదయం 9 గంటలకే పిల్లలు కేంద్రాల్లో ఉండాలి
ఆటపాటలతో విద్యాబోధనకు ప్రాధాన్యం..
గ్రామాన్ని జిల్లా స్థాయిలో ఆదర్శంగా నిలుపుతాం
సర్పంచ్ అడప శ్యామ్
నాడు ఫీల్డ్ అసిస్టెంట్ నేడు సర్పంచ్







**కామారెడ్డి టౌన్ ఆగస్టు 12 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం క్యాసంపల్లి, గ్రామ ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందేలా చూడడంతో పాటు చిన్నారుల విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, పారిశుద్ధ్యం, పచ్చదనం తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలతో పాటు పల్లె దవాఖానను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కేంద్రాలను సందర్శించి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. పిల్లల హాజరు, వారికి అందుతున్న ఆహారం, విద్యాబోధన, రికార్డుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.

### అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై ప్రత్యేక దృష్టి

గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సర్పంచ్ అడప శ్యామ్ చిన్నారుల హాజరు రిజిస్టర్లు, ఇతర రికార్డులను పరిశీలించారు. ప్రతిరోజూ పిల్లల హాజరును సక్రమంగా నమోదు చేయాలని, రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి వివరాలతో నిర్వహించాలని సూచించారు. కేంద్రంలో పిల్లల సంఖ్య, హాజరైన పిల్లల వివరాలు, అందిస్తున్న సేవలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా భద్రపరచాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేసే కేంద్రాలని, ఇక్కడే పిల్లలకు విద్యపై ఆసక్తి, క్రమశిక్షణ, సామాజిక నైపుణ్యాలు అలవడతాయని తెలిపారు. అందువల్ల అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన అందించాలని సూచించారు.

### ఉదయం 9 గంటలలోపు పిల్లలను ఇంటి వద్ద నుంచి తీసుకురావాలి

అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులను సకాలంలో తీసుకురావడంపై సర్పంచ్ ప్రత్యేకంగా సూచనలు చేశారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటలలోపు పిల్లలను వారి ఇళ్ల వద్ద నుంచి తీసుకువచ్చి అంగన్వాడీ కేంద్రాల్లో హాజరయ్యేలా చూడాలని అన్నారు. కేంద్రం పూర్తయిన తర్వాత కూడా పిల్లలను ఒంటరిగా పంపకుండా, వారి ఇళ్ల వద్దకు సురక్షితంగా తీసుకెళ్లాలని సూచించారు.

పిల్లల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. చిన్నారులను ఇంటి వద్ద నుంచి కేంద్రానికి తీసుకురావడం, తిరిగి ఇంటికి చేర్చడం వంటి విషయాల్లో సిబ్బంది పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. తల్లిదండ్రులతో కూడా సిబ్బంది నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ పిల్లల హాజరును పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### పిల్లలకు పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలి

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న ఆహారం గురించి కూడా సర్పంచ్ ఆరా తీశారు. పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న అన్నం, పౌష్టికాహారం సక్రమంగా అందేలా చూడాలని అన్నారు. చిన్నారుల ఎదుగుదలకు పౌష్టికాహారం అత్యంత అవసరమని, ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. పిల్లలకు సమయానికి ఆహారం అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం చేసేలా చూడాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల విషయంలో అంగన్వాడీ సిబ్బంది తల్లిదండ్రులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు.

### ఆటలు, పాటల ద్వారా పిల్లలకు విద్యాబోధన

చిన్నారులకు విద్యాబోధన విషయంలో సర్పంచ్ పలు సూచనలు చేశారు. పిల్లలను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా ఆటలు, పాటలు, కథలు, అక్షరాభ్యాసం, వినోదాత్మక కార్యక్రమాల ద్వారా విద్యను అందించాలని అన్నారు. ఆటపాటలతో నేర్పిన విషయాలు చిన్నారులకు సులభంగా అర్థమవుతాయని తెలిపారు. తనిఖీ సమయంలో గ్రామంలోని ఓ అంగన్వాడీ కేంద్రంలో టీచర్‌తో పాటు ఆయమ్మ కూడా చిన్నారులను ఒకచోట కూర్చోబెట్టి పాటల రూపంలో అ ఆ లు నేర్పించడం సర్పంచ్‌ను ఆకట్టుకుంది. చిన్నారులతో కలిసి పాటలు పాడిస్తూ, వారికి అక్షరాలను పరిచయం చేస్తూ, ఆసక్తికరమైన రీతిలో విద్యాబోధన చేస్తున్న ఆయమ్మను ఆయన అభినందించారు. చిన్నారులు చదువుపై ఆసక్తి చూపేలా ప్రతిరోజూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించాలని సర్పంచ్ సూచించారు. పిల్లలు ఆనందంగా కేంద్రానికి వచ్చే విధంగా అంగన్వాడీ వాతావరణాన్ని తీర్చిదిద్దాలని అన్నారు.

### రికార్డుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి

అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించిన సర్పంచ్, ప్రతి వివరాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. పిల్లల హాజరు, ఆహారం, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. రికార్డులు కేవలం తనిఖీల సమయంలో మాత్రమే కాకుండా ప్రతిరోజూ క్రమపద్ధతిలో నిర్వహించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని తెలిపారు.

### పల్లె దవాఖానను కూడా పరిశీలించిన సర్పంచ్

అంగన్వాడీ కేంద్రాల తనిఖీ అనంతరం గ్రామంలోని పల్లె దవాఖానను సర్పంచ్ అడప శ్యామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, పరిసరాల పరిశుభ్రత, అందుబాటులో ఉన్న సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. గ్రామ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు గ్రామంలోనే అందుబాటులో ఉండేలా పల్లె దవాఖానను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

పల్లె దవాఖాన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించిన సర్పంచ్ అక్కడ పచ్చదనాన్ని పెంచే విధంగా చేపడుతున్న చర్యలను అభినందించారు. దవాఖాన చుట్టూ ఉన్న ప్రాంతాన్ని సుందర వనంగా తీర్చిదిద్దేలా మరిన్ని మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

### సుందర వనంగా పల్లె దవాఖాన పరిసరాలు

క్యాసంపల్లి పల్లె దవాఖాన పరిసరాలు పచ్చదనంతో ఆహ్లాదకరంగా కనిపించేలా చర్యలు చేపట్టడం గ్రామ ప్రత్యేకతగా నిలుస్తోంది. దవాఖానకు వచ్చే రోగులు, వారి కుటుంబ సభ్యులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పరిసరాలను అభివృద్ధి చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. దవాఖాన పరిసరాల్లో ఇంకుడు గుంతలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో నీటి సంరక్షణకు మరింత ప్రాధాన్యం ఇచ్చి అవసరమైన చోట్ల ఇంకుడు గుంతలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

### ప్రజలకు అన్ని సేవలు ఒకే ప్రాంతంలో

క్యాసంపల్లి గ్రామంలో ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సదుపాయాలు ఒకే ప్రాంతంలో అందుబాటులో ఉండేలా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని సర్పంచ్ తెలిపారు. మహిళా సంఘ భవనం, నూతన గ్రామ పంచాయతీ భవనం, పల్లె దవాఖాన, రైతు వేదిక తదితర భవనాలు ఒకే ప్రాంతంలో ఉండటం వల్ల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని అన్నారు.

గ్రామ ప్రజలు వివిధ పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ సేవలను వీలైనంత వరకు గ్రామంలోనే అందుబాటులోకి తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. గ్రామానికి అవసరమైన మరిన్ని మౌలిక సదుపాయాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.

నాడు ఫీల్డ్ అసిస్టెంట్.. నేడు సర్పంచ్

గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ గతంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో నేరుగా పనిచేసిన అనుభవం ప్రస్తుతం సర్పంచ్‌గా ఆయనకు ఎంతో ఉపయోగపడుతోంది. గ్రామ ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటూ గ్రామాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఉన్న సమయంలో గ్రామ ప్రజలతో ఏర్పడిన అనుబంధాన్ని కొనసాగిస్తూ ప్రస్తుతం సర్పంచ్‌గా ప్రతి ప్రాంతాన్ని సందర్శిస్తూ సమస్యలను గుర్తిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పల్లె దవాఖాన, గ్రామ పంచాయతీ, రైతు వేదిక తదితర ప్రజా సేవా కేంద్రాల పనితీరును పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేస్తున్నారు.

యువ సర్పంచ్ ఆధ్వర్యంలో అభివృద్ధి వైపు అడుగులు

యువ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన అడప శ్యామ్ గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రజల సహకారంతో క్యాసంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పరిశుభ్రత, పచ్చదనం, విద్య, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.

గ్రామంలోని ప్రతి ప్రభుత్వ సంస్థ ప్రజలకు ఉపయోగపడేలా పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు పరిశీలనలు చేస్తామని అన్నారు. సమస్యలు ఎక్కడ ఉన్నా వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

మండలంలోనే కాదు.. జిల్లాలోనూ క్యాసంపల్లి ముందుండాలి

క్యాసంపల్లి గ్రామాన్ని కేవలం మండల స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా ముందంజలో నిలపాలన్నదే తన ప్రధాన లక్ష్యమని సర్పంచ్ అడప శ్యామ్ తెలిపారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పరిశుభ్రత, పచ్చదనం, ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్న సదుపాయాలు, ప్రభుత్వ సేవల అమలు తదితర అంశాల్లో క్యాసంపల్లికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని కృషి చేస్తున్నామని చెప్పారు.

గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రజలందరి సహకారం అవసరమని అన్నారు. గ్రామ అభివృద్ధి ఒక్క ప్రజాప్రతినిధి వల్ల సాధ్యం కాదని, ప్రజలు, అధికారులు, సిబ్బంది, యువత, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

క్యాసంపల్లి గ్రామాన్ని పరిశుభ్రత, పచ్చదనం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ప్రజా సేవల్లో ముందంజలో నిలబెట్టి జిల్లా స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే తన లక్ష్యమని సర్పంచ్ అడప శ్యామ్ పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ అంగన్వాడీ టీచర్లు ఆయాలు పల్లె దావకాన డాక్టర్ లు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# రసవత్తరంగా ప్రకాష్ గౌడ్ ఫ్యామిలీ డ్రామా..

**హైదరాబాద్ :** రాజేంద్రనగర్ రాజకీయం వేడెక్కింది. అధికారం, కుటుంబ బంధాలు, వ్యక్తిగత వివాహ నిర్ణయాలు కలగలిసి ఒక సంచలనాత్మక పొలిటికల్ డ్రామాకు తెరలేపాయి. నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు సొంత ఇంట్లోనే ఊహించని సవాలు ఎదురైంది. ఆయన కుమారుడు సంతోష్ గౌడ్ నేరుగా తండ్రిపైనే తీవ్రస్థాయిలో తిరుగుబాటు బావుటా ఎగరవేసి, మీడియా ముందుకు రావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రజాప్రతినిధిగా అధికార పీఠంపై ఉన్న తండ్రికి, తన ప్రేమ వివాహానికి రక్షణ కోరుతున్న కుమారుడికి నడుమ సాగుతున్న ఈ పోరు ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వివాదానికి మూలం సంతోష్ గౌడ్ ప్రేమ వివాహ నిర్ణయమే. రూపా రెడ్డి కుమార్తెను వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నప్పటి నుంచి కుటుంబంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. కేవలం వివాహాన్ని అడ్డుకోవడమే కాకుండా, తమకు మద్దతుగా నిలిచిన వారిపై భౌతిక దాడులు చేయిస్తున్నారని సంతోష్ నేరుగా ఎమ్మెల్యేపైనే సంచలన ఆరోపణలు చేశారు. ఇటీవల మణికొండలోని రూపా రెడ్డి నివాసంలో అపరిచిత వ్యక్తులు ప్రవేశించి సృష్టించిన అలజడి వెనుక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హస్తం ఉందని, అంతర్గత ఆస్తి తగాదాలు, మనస్పర్థలే ఈ దాడులకు కారణమని ఆయన స్పష్టం



చేశారు. అధికార వర్గాల ఒత్తిడి, పోలీసుల వైఖరిపై కూడా సంతోష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రాణభయంతో అత్యవసరంగా డయల్-100 ద్వారా రక్షణ కోరినప్పటికీ, నార్సింగ్ పోలీసులు స్పందించిన తీరు అనుమానాస్పదంగా ఉందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి రాజకీయాధికారానికి పోలీసులు తలొగ్గారని, బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి, రివర్స్‌లో తమపైనే అక్రమ కేసులు బనాయించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. నిజాలు బయటపెట్టినందుకు తమ ప్రాణాలకు మరింత ముప్పు పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. అటు బాధితురాలు రూపా రెడ్డి సైతం ఇది ఒక ముందస్తు ప్రణాళిక ప్రకారం జరుగుతున్న రాజకీయ కుట్ర అని పేర్కొన్నారు. తమను జైలుకు పంపించేందుకు ఎమ్మెల్యే వర్గం తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని, ప్రశాంతంగా జీవించే తమ కుటుంబానికి పోలీసు ఉన్నతాధికారులు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అయితే, ఈ డ్రామాలో ఊహించని మలుపుగా రూపారెడ్డిని పోలీసులు చిట్టీల పేరుతో మోసాలకు పాల్పడ్డారనే కేసులో అరెస్టు చేయడం స్థానికంగా మరింత ఉత్కంఠను పెంచింది. ఇది పోలీసులపై వచ్చిన ఆరోపణల కవర్-అప్ చర్యనా లేక పాత కేసుల అమలులో భాగమా అనే చర్చ మొదలైంది. మరోవైపు ఈ సంచలన ఆరోపణలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శైలి వ్యూహాత్మకంగా ఉంది. వాడెవడో తనకు తెలియదని, ఈ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన సింపుల్ గా కొట్టి పారేశారు. సొంత కుమారుడి గుర్తింపునే ప్రశ్నించేలా వ్యాఖ్యానించడం ద్వారా ఈ వివాదం తీవ్రతను తగ్గించేందుకు ప్రయత్నించారా లేక సరైన సమయంలో పూర్తిస్థాయి సమాధానం చెప్పేందుకు సమయం తీసుకుంటున్నారా అనే కోణంలో విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి రాజేంద్రనగర్ శాసనసభ్యుడి కుటుంబంలో రగులుకున్న ఈ నిప్పు, ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా రాజకీయంగా పెద్ద దుమారాన్నే రేపుతోంది. అధికార బలం, కుటుంబ అంతర్గత వివాదాలు, పోలీసు వ్యవస్థ తీరు కలగలిసిన ఈ ఎపిసోడ్ రాబోయే రోజుల్లో ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

## బిజినెస్

### అపోలో హాస్పిటల్స్ లాభం 610 కోట్లు

**న్యూఢిల్లీ :** అపోలో హాస్పిటల్స్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.610.4 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది. కిందటేడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.441 కోట్ల లాభంతో పోలిస్తే 38.4 శాతం వృద్ధి కనబరిచింది. సమీక్షాకాలంలో సంస్థ కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.5,842.1 కోట్ల నుంచి రూ.7,043.5 కోట్లకు చేరుకున్నట్టు బీఎస్‌ఈకి సమాచారం అందించింది. వీటిలో హెల్త్‌కేర్ సేవల నుంచి రూ.3,619 కోట్ల ఆదాయం సమకూరగా, డిజిటల్ హెల్త్, ఫార్మసీ డిస్ట్రిబ్యూషన్ నుంచి రూ.2,977 కోట్లు సమకూరాయి. అలాగే రిటైల్ హెల్త్, డయాగ్నోస్టిక్ సెగ్మెంట్ నుంచి మరో రూ.499 కోట్లు లభించాయి.

### క్యాప్‌స్టన్ హోమ్ సర్వీసెస్ యాప్



**కొండాపూర్ :** మానవ వనరుల సేవా రంగంలో రెండు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన క్యాప్‌స్టన్ సర్వీసెస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ క్యాప్‌స్టన్ హోమ్ సర్వీసెస్ యాప్‌ను ఆవిష్కరించింది. ఈ యాప్‌ను ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున ముఖ్య అతిథిగా హాజరై మార్కెట్లో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ యాప్‌నకు ఆయన ప్రచారకర్తగా కూడా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐపీఎస్, సంస్థ చైర్మన్ డాక్టర్ సీఆర్ నాయుడు మాట్లాడుతూ... యాప్ ద్వారా బ్యూటీ, క్లీనింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, ఏసీ సర్వీసింగ్, కార్పెంటర్, పెస్ట్ కంట్రోల్ తదితర గృహ సేవలను పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన సిబ్బందితో అందించనున్నట్టు చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రారంభమైన సేవలను త్వరలో ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి ప్రధాన నగరాలకు విస్తరించనున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా నైపుణ్యం కలిగిన వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని ఆయన పేరొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ కొడాలి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధరల సూచీ మరింత పైపైకి..

# జూలై నెలలో 4.45 శాతంగా నమోదు



**న్యూఢిల్లీ :** ధరల సూచీ మరింత భగ్గుమన్నది. ఆహార పదార్థాల ధరలు భగ్గుమనడంతో జూలై నెలకుగాను రిటైల్ ధరల సూచీ 4.45 శాతానికి ఎగబాకింది. ప్రధానంగా ఉల్లి, అల్లంతోపాటు ఇతర ఆహార పదార్థాల ధరలు రిజర్వు బ్యాంక్ అంచనావేసిన దానికంటే అధికంగా ఉండటంతో వరుసగా రెండోనెలలోనూ దూసుకుపోయింది. జూన్ నెలలో రిటైల్ ధరల సూచీ 4.38 శాతంగా ఉంది. గత నెలలో ఆహార ద్రవ్యోల్బణ సూచీ 5.32 శాతం నుంచి 5.52 శాతానికి ఎగబాకినట్టు జాతీయ గణాంకాల శాఖ తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. జూన్ నెలలో 4.73 శాతంగా ఉన్న ఉల్లి ధరల సూచీ ఆ మరుసటి నెలలో ఏకంగా నాలుగింతలు పెరిగి 22.54 శాతానికి ఎగబాకింది. అలాగే అల్లం ధరల సూచీ 83.62 శాతానికి చేరుకోగా..వెల్లుల్లి ధరలు కూడా భారీగా పుంజుకున్నాయి. మరోవైపు, బంగాళాదుంప, బెండకాయ, టమాట ధరలు మాత్రం భారీగా పడిపోయాయి. రిజర్వుబ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ నెల మొదట్లో చమురు, ఆహార పదార్థాల కారణంగానే ధరల సూచీ భారీగా పెరుగనున్నట్టు వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం నాటికి మరింత పెరిగే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తంచేశారు.

**తెలంగాణలో అత్యధికం..**

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో ధరల సూచీ గరిష్ఠ స్థాయికి చేరుకున్నది. జూలై నెలలో రాష్ట్రంలో ధరల సూచీ 6.32 శాతానికి ఎగబాకింది. మిజోరాంలో అత్యంత తక్కువ స్థాయి 1.84 శాతంగా నమోదైంది. క్రిసిల్ సీనియర్ డైరెక్టర్ దీప్తి దేశ్‌పాండే మాట్లాడుతూ..ఆహార పదార్థాల ధరల పెరుగుదల మందగించడం, ఆహారేతర ఉత్పత్తుల ధరలు స్థిరంగా ఉండటంతో జూలై నెలకుగాను ద్రవ్యోల్బణ విషయంలో కొంత ఉపశమనం లభించిందన్నారు. ఆహార ద్రవ్యోల్బణంపై ప్రతికూల ప్రభావం, అధిక వంటనూనెల ధరలు, జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రభావంతో క్రమంగా తగ్గుముఖం పట్టిందని, ముఖ్యంగా రవాణా ఖర్చులు వంటి ముడిసరుకుల వ్యయాలు క్రమంగా వినియోగదారులపై పటడం వంటి అంశాలు రాబోయే నెలల్లో ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచుతాయని అంచనావేస్తున్నట్టు చెప్పారు.

# హైదరాబాద్‌లో ట్రంప్ టవర్స్..


## రూ.2 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్న సంస్థ

**హైదరాబాద్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చెందిన రియల్ ఎస్టేట్ సంస్థ..తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టింది. దక్షిణాదిలో తన తొలి హౌజింగ్ ప్రాజెక్టును హైదరాబాద్‌లో త్వరలో ప్రారంభించబోతున్నట్టు ప్రకటించింది. రూ.2 వేల కోట్ల పెట్టుబడితో నిర్మించతలపెట్టిన ఈ లగ్జరీ హౌసింగ్ ప్రాజెక్టును కోకాపేట్‌లోని గోల్డెన్ మైల్ రోడ్డులో నిర్మించబోతున్నది. 65 అంతస్తుల రెండు టవర్లలో 450 అపార్ట్‌మెంట్లు, 16 పెంట్‌హౌస్‌లను 22 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నది. త్వరలో భూమి పూజ చేయనున్న ఈ లగ్జరీ ప్రాజెక్టును ట్రిబెకా డెవలపర్స్, ఐరా రియల్టీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వచ్చే ఐదేండ్లలో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ముంబైకి చెందిన ట్రిబెకా డెవలపర్స్ వర్గాలు వెల్లడించాయి.+వశీస్త్రతీఖజూష్ట్రఅఎ =వటవతీవఅఎవ

భారత్‌లో ట్రంప్ బ్రాండెడ్ ప్రాజెక్టులను ఈ రియల్ ఎస్టేట్ సంస్థనే నిర్మిస్తున్నది. ఇప్పటికే ఎనిమిది ప్రాజెక్టులను పుణె, ముంబై, కోల్‌కతా, గురుగ్రామ్‌ల్లో నిర్మించినట్టు ట్రిబెకా డెవలపర్స్ ఫౌండర్ కల్పేష్ మెహతా తెలిపారు. దక్షిణాదిలో నిర్మిస్తున్న తొలి రెసిడెన్షియల్ ప్రాజెక్టు ఇదేనని ఆయన వెల్లడించారు. ఈ లగ్జరీ ప్రాజెక్టునకు రెరా అనుమతులు కూడా లభించాయన్నారు. ఈ ప్రాజెక్టు కోసం రూ.1,700 కోట్ల నుంచి రూ.1,800 కోట్ల వరకు పెట్టుబడి పెడుతున్నట్టు, అలాగే భూమి కోసం అదనంగా రూ.250 కోట్ల నిధులను వెచ్చించినట్టు చెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తైన తర్వాత అపార్ట్‌మెంట్ల విక్రయం ద్వారా రూ.3,500-4,200 కోట్ల వరకు ఆదాయం సమకూరవచ్చునని పేర్కొన్నారు. ఇప్పటికే ఎనిమిది పెంట్‌హౌస్‌లు అమ్ముడయ్యాయని, వీటి మొత్తం విలువ రూ.250 కోట్లని వెల్లడించారు. అలాగే రూ.62 కోట్ల విలువైన మరో పెంట్‌హౌజ్ కూడా అమ్ముడైందన్నారు.

**ట్రంప్ టవర్స్ వివరాలు**

65 అంతస్తులతో రెండు టవర్ల నిర్మాణం



దీంట్లో 450 అపార్ట్‌మెంట్లు, 16 పెంట్‌హౌస్

ఒక్కో అపార్ట్‌మెంట్ ధర రూ.5 కోట్లుగా నిర్ణయించింది.

3, 4,5 బీహెచ్‌కే ప్లాట్లు నిర్మిస్తున్నారు.

# సిరాజ్‌పైనే పేస్ భారం..

## బుమ్రా గైర్హాజరీలో బౌలింగ్ దళాన్ని నడిపించనున్న మియాభాయ్

శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు సమయం దగ్గరపడుతుండగా.. గాలె, కొలంబోలో స్పిన్‌కు అనుకూలించే పిచ్‌లు, లంక స్పిన్నర్లతో ఎదురయ్యే సవాల్ గురించే ప్రధాన చర్చ నడుస్తోంది. ఆతిథ్య స్పిన్నర్లకు భారత బ్యాటర్లకు ఎలా కౌంటర్ ఇస్తారు? మన స్పిన్ బౌలర్లు ప్రత్యర్థులను ఎలా కట్టడి చేస్తారు? అన్న విశ్లేషణల నడుమ తన పేస్ పవర్‌తో మ్యాచ్ ఫలితాలను మార్చేందుకు 32 ఏండ్ల హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ నిశ్శబ్దంగా సిద్ధం అవుతున్నాడు. ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా అందుబాటులో లేకపోవడంతో భారత పేస్ సారథిగా అతను బాధ్యతలు చేపట్టనున్నాడు. శనివారం మొదలయ్యే తొలి టెస్టులో యువ పేసర్లు ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్‌కు దిశానిర్దేశం చేస్తూనే, పేస్ దళాన్ని ముందుం డి నడిపించే భారాన్ని భుజాలపై వేసుకోనున్నాడు.

**బుమ్రా లేకుంటే మరింత డేంజర్**

బుమ్రా లేని సమయంలో జట్టు బాధ్యతలను భుజానకెత్తుకోవడం సిరాజ్‌కు కొత్తేమీ కాదు. గతేడాది ఇంగ్లండ్‌తో జరిగిన బర్మింగ్‌హామ్ టెస్టులో వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా విశ్రాంతి తీసుకోగా.. హైదరాబాదీ తొలి ఇన్నింగ్స్‌లో 70 పరుగులిచ్చి 6 వికెట్లు తీసి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. ఆ సిరీస్‌లో ఏకంగా 1113 బంతులు విసిరి 23 వికెట్లు పడగొట్టాడు. గాలె, కొలంబోలో



ఫ్లాట్, టర్నింగ్ వికెట్లపై సిరాజ్ ఇప్పుడు అన్ని బంతులు వేయాల్సిన అవసరం లేకపోయినా సిరీస్‌లో తన పాత్ర భారత్‌కు కీలకం కానుంది. అయితే, ఇంకో ఎండ్‌లో బుమ్రా లేని టైమ్‌లో ఈ హైదరాబాదీ పేసర్ మరింత పవర్‌ఫుల్‌గా మారుతాడు. తన కెరీర్‌లో బుమ్రాతో కలిపి ఆడిన 29 టెస్టుల్లో సిరాజ్ 32 సగటుతో 90 వికెట్లు తీశాడు. అదే బుమ్రా లేకుండా పేస్ దళపతిగా బరిలోకి దిగిన 17 టెస్టుల్లో ఏకంగా 25.4 మెరుగైన సగటుతో 50 వికెట్లు పడగొట్టాడు. లీడ్ బౌలర్‌గా ఉన్నప్పుడు సిరాజ్ ఎంత ప్రమాదకరంగా ఉంటాడో చెప్పేందుకు ఈ గణాంకాలే నిదర్శనం.

**భారత్‌కు ట్రంప్ కార్డ్**

లంకలో తేమతో కూడిన వాతావరణం, ఫ్లాట్ పిచ్‌లపై పేసర్లకు పెద్దగా సహకారం లభించదు. అలాంటి పరిస్థితుల్లోనూ ఒకే తీవ్రతతో బౌలింగ్ చేయడం.. వికెట్ అవసరమైనప్పుడు విభిన్నమైన లైన్ అండ్ లెంగ్త్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను తికమక పెట్టే సిరాజ్ నైజం అతనికి ప్లస్ పాయింట్ కానుంది. బ్యాటర్లను నిస్సహాయులుగా మార్చే తన మార్కు మ్యాజిక్ ఇన్‌కమింగ్ డెలివరీ, అప్పుడప్పుడు ఇన్‌సైడ్ ఎడ్జ్‌ను రాబట్టగల సాధారణ ఫుల్ లెంగ్త్ బంతులే ఇక్కడ అతనికి ఆయుధాలు కానున్నాయి. 'సిరాజ్ ఎప్పుడూ తలవంచడు. ఎలాంటి సవాలునైనా స్వీకరిస్తాడు. రోజులో తొలి బంతి అయినా, ఆఖరి బంతైనా ఒకే తీవ్రతతో బౌలింగ్ చేయడం అతని నైజం. టెన్నిస్ బాల్ క్రికెట్ నేపథ్యం నుంచి రావడం వల్ల సుదీర్ఘంగా బౌలింగ్ చేసే సత్తువ అతనికి ఉంది' అని హైదరాబాద్‌లో సిరాజ్ చిన్ననాటి మెంటర్ మహ్మూద్ అహ్మద్ చెప్పాడు. బౌలింగ్‌లోనే కాకుండా లోయర్ ఆర్డర్‌లో బ్యాటర్‌గానూ సిరాజ్ ఈ సిరీస్‌లో జట్టుకు కీలకం కానున్నాడు. కొలంబోలో శ్రీలంక క్రికెట్ ఎలెవన్‌తో జరిగిన వామప్ మ్యాచ్‌లో 15 బంతుల్లోనే అజేయంగా 32 పరుగులు చేసిన అతను వరుసగా మూడు సిక్సర్లు బాది జట్టుకు ఊహించని విజయాన్ని అందించాడు. తోటి ఆటగాళ్లు మియా భాయ్ అని ముద్దుగా పిలిచే సిరాజ్ ఈ సిరీస్‌లో భారత్‌కు ట్రంప్ కార్డ్‌గా మారే అవకాశం ఉంది.

### ఐఎస్ఎస్ఎఫ్ ర్యాంకుల్లో అగ్రస్థానం




**ఢిల్లీ :** హైదరాబాదీ షూటర్ ఇషా సింగ్ ఐఎస్ఎస్ఎఫ్ ర్యాంకుల్లో అదరగొట్టింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ కేటగిరీలో ఇషా.. 6,384 పాయింట్లతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఇటీవలి కాలంలో నిలకడగా రాణిస్తున్న ఇషా.. ఈ ఏడాది ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్‌కప్ సర్క్యూట్‌లో భాగంగా మునిచ్, హాంగ్జౌలో స్వర్ణాలు గెలిచి సత్తాచాటింది. పతకాలతో పాటు తాజాగా ఆమె తన ర్యాంకునూ మెరుగుపరుచుకుని అగ్రస్థానానికి చేరుకోవడం గమనార్హం. కాగా ఐఎస్ఎస్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్‌కు చేరడం ఇషాకు ఇదే తొలిసారి. అంతేగాక మహిళల పది మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలోనూ ఇషా.. 4,961 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది.

## స్పోర్ట్స్

### సెప్టెంబర్‌లో అఫ్గాన్‌తో టీ20 సిరీస్



**ఢిల్లీ :** కొద్దిరోజుల క్రితం టీమిండియాతో వన్డే సిరీస్ ఆడేందుకు ఇక్కడకు వచ్చిన అఫ్గానిస్థాన్.. వచ్చేనెలలో మరోసారి భారత్‌కు రానుంది. సెప్టెంబర్‌లో మెన్ ఇన్ బ్లూతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో పోటీపడేందుకు కాబూలీలు భారత్‌కు రానున్నారు. ఈ మేరకు బీసీసీఐ, అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) బుధవారం సంయుక్తంగా ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించాయి. సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో ఇరుజట్లూ ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా మూడు టీ20లు ఆడతాయని తెలిపాయి.

### తొలి టెస్టుకు లంక జట్టు ప్రకటన




**గాలె :** సొంతగడ్డపై భారత్‌తో ఈనెల 15 నుంచి జరుగబోయే తొలి టెస్టుకు శ్రీలంక తమ జట్టును ప్రకటించింది. ధనంజయ డి సిల్వ సారథ్యంలోని 16 మంది సభ్యులు గల ఈ జట్టులో వికెట్ కీపర్ బ్యాటర్ నిరోషన్ డిక్‌వెలాతో పాటు అన్‌క్యాప్డ్ ఆఫ్ స్పిన్నర్ నువాంత కేశర చోటు దక్కించుకున్నారు. 2023లో న్యూజిలాండ్‌తో చివరగా టెస్టు ఆడిన డిక్‌వెలా.. రెగ్యులర్ వికెట్‌కీపర్ కుశాల్ మెండిస్ గాయం కారణంగా సిరీస్ నుంచి తప్పుకోవడంతో 33 ఏండ్ల వయసులో అవకాశాన్ని దక్కించుకున్నాడు. వీరితో పాటు యువ బ్యాటర్ పసిందు సూరియబండారా, లెఫ్టార్మ్ పేసర్ దిల్షాన్ మధుశంక సైతం జట్టులోకి వచ్చారు.

# మాస్ మహారాజా రవితేజ 'ఇరుముడి' ట్రైలర్ వచ్చేసింది..



మాస్ మహారాజా రవితేజ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఇరుముడి' ట్రైలర్ తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ కాలేజీలో అత్యంత భారీ స్థాయిలో నిర్వహించిన ప్రత్యేక లాంచ్ ఈవెంట్‌లో చిత్ర యూనిట్ ఈ ట్రైలర్‌ను విడుదల చేసింది. ట్రైలర్ ఆద్యంతం సినిమాపై భారీ అంచనాలను పెంచేలా ఉంది. రవితేజను ఇప్పటివరకు ఎన్నడూ చూడని సరికొత్త డిఫరెంట్ వేరియేషన్‌లో ఈ చిత్రంలో చూపించబోతున్నట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఒకవైపు అదిరిపోయే మాస్ యాక్షన్ ఎలిమెంట్స్, మరోవైపు తండ్రీకూతుళ్ల మధ్య ఉండే హృదయానికి హత్తుకునే ఎమోషనల్ బాండింగ్, అలాగే కథకు తగ్గట్టుగా జోడించిన డివైన్ టచ్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, బేబీ నక్షత్ర, అజయ్ ఘోష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాశ్ కుమార్ ఈ సినిమాకు అద్భుతమైన బాణీలు అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్ మరియు టీ-సిరీస్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా, ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 21న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

**ఆగస్టు 21న గ్రాండ్ రిలీజ్!**

# కొలమానం లేని సరదాలు



అగ్ర దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ సంస్థ తెరకెక్కిస్తున్న చిత్రం 'రోమాంచకం'. సుమంత్‌ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రం ద్వారా వేణుగోపాల్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మాత. సెప్టెంబర్ 3న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్ వేగం పెంచారు. బుధవారం టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు. 'ఈ లోకం ఎంతో కొత్తగా, మారిపోయే ఈ దినం, లోకంలో ఉందీ కేవలం నువ్వు నేను ఇద్దరం, గడియారం లేని సమయాలు, కొలమానం లేని సరదాలు, అంతా మనకు సొంతాలు' అంటూ చంద్రబోస్ రచించిన ఈ పాటకు వాసుకీ వైభవ్ స్వరాల్ని అందించారు. మెలోడీ ప్రధానంగా ఈ పాట సాగింది. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలబోసిన కథాంశమిదని మేకర్స్ తెలిపారు.



# 'రాకా'లో గిరిజన రాణిగా?

అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'రాకా' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. పురాణ, వేద, వర్తమాన కాలాల్ని అనుసంధానిస్తూ సాగే కథాంశమిదని, పునర్జన్మ, ప్రతీకారం అంశాలు ప్రధానంగా ఉంటాయని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో దీపికా పడుకోన్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే కథారీత్యా మరో ఇద్దరు నాయికలకు చోటుందని చెబుతున్నారు. బాలీవుడ్ నుంచి వెలువడుతున్న వార్తల్ని బట్టి ఈ సినిమాలో జాన్వీకపూర్, రష్మిక మందన్న కీలక పాత్రల్లో కనిపించబోతున్నారని తెలిసింది. వారి పాత్రల తీరుతెన్నుల గురించి కూడా బాలీవుడ్ మీడియాలో ఆసక్తికరమైన కథనాలొస్తున్నాయి. జాన్వీకపూర్ గిరిజన రాణి పాత్రలో కనిపిస్తుందని, 'రాకా' కథా ప్రపంచంలో ఆమె పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని చెబుతున్నారు. ఇక రష్మిక మందన్న పురాణకాలం నాటి రక్షకురాలి పాత్రలో కనిపిస్తుందని సమాచారం. అయితే ఇవన్నీ కేవలం ఊహాగానాలేనా? వీటిలో ఏమైనా వాస్తవం ఉందా? అనే విషయాల్లో స్పష్టత రావాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సిందే అంటున్నారు. 'రాకా' షూటింగ్ ప్రస్తుతం ముంబయిలో జరుగుతున్నది. వచ్చే ఏడాది డిసెంబర్‌లో ఈ సినిమా విడుదలకానుంది.

# టాలీవుడ్‌కు శ్రీలీల దూరమవుతోందా? అసలు కారణం ఇదేనా!



ఒకప్పుడు వరుస సినిమాలతో టాలీవుడ్‌లో బిజీగా ఉన్న శ్రీలీల ప్రస్తుతం తెలుగు ప్రాజెక్టుల విషయంలో కాస్త నెమ్మదించినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో కొత్త తెలుగు సినిమా ఏదీ లేకపోవడంతో, టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గాయా అనే చర్చ మొదలైంది. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందఉ'తో గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల, ఆ తర్వాత చాలా మంది అగ్ర హీరోల సరసన వరుస అవకాశాలు అందుకుంది. అయితే 'రాబిన్‌హుడ్', 'మాస్ జాతర', 'ఉస్తాద్ భగత్ సింగ్' వంటి సినిమాల ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం ఆమె కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే శ్రీలీల పూర్తిగా టాలీవుడ్‌కు దూరమవుతున్నారని చెప్పడం తొందరపాటే. ప్రస్తుతం ఆమె తమిళం, హిందీ చిత్రాలపై ఎక్కువగా దృష్టి పెడుతోంది. తమిళ నటుడు ధనుష్‌తో ఓ తమిళ సినిమాలో నటిస్తుండగా, బాలీవుడ్‌లోనూ కార్తీక్ ఆర్యన్, ఇబ్రహీం అలీ ఖాన్ వంటి హీరోలతో ప్రాజెక్టులు చేస్తోంది. తెలుగులో వరుసగా సినిమాలు చేసిన తర్వాత శ్రీలీల ప్రస్తుతం ప్రాజెక్టుల సంఖ్య కంటే విభిన్నమైన కథలు, మంచి పాత్రల కోసం ఇతర భాషల్లో అవకాశాలపై దృష్టి పెడుతున్నట్లు కనిపిస్తోంది. చాలా కాలంగా వరుసగా కమర్షియల్ చిత్రాల్లో హీరోయిన్‌గా శ్రీలీల కనిపించింది. ఇప్పుడు ఇతర పరిశ్రమల్లో తన పరిధిని విస్తరించుకోవడం ద్వారా కొత్త ఇమేజ్‌ను సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967